

94 శాతం స్ట్రైక్ రేట్‌తో, 164 సీట్ల భారీ విజయంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ప్రజలే ప్రజాస్వామ్య శక్తిని చాటుతూ చారిత్రాత్మక తీర్పునిచ్చారు. ప్రభుత్వానికి అండగా నిలిచిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



శనివారం 13.06.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 52 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00




# రూ.లక్ష కోట్లతో మిషన్ రాయలసీమ ప్రాజెక్టు !



- చిన్నప్పుడు టీచర్లు కొట్టారనే కోపంతోనే జగన్ వాళ్లపై కక్షగట్టాడు
- జగన్ తెచ్చిన కంపెనీలు ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్
- డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ వల్లే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- డీఎస్సీ విషయంలో జగన్ చేస్తున్న ఆరోపణలు అంబేద్కర్ రాజ్యాంగంపైన
- జగన్ పేరులో ఉన్న జీ అంటే జెన్ జీ కాదు... గొడ్డలి... విధ్వంసమే ఆయన అజెండా

తిరుపతి కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభలో మంత్రి నారా లోకేష్

**తిరుపతి (జర్నలిస్ట్ ఫైల్) :** రాయలసీమను రాయల్ సీమగా మార్చడమే ఎన్డీయే లక్ష్యం. లక్షకోట్లతో చేపట్టబోయే మిషన్ రాయలసీమ ప్రాజెక్టు దేశానికే ఆదర్శం కాబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా తిరుపతిలో నిర్వహించిన విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాయల్ ఎన్‌ఫీల్డ్, క్యారియర్, ఎల్ జీ, రిలయన్స్ సీమకే వచ్చాయి. ఇది రాయలసీమపై మాకు ఉన్న నిబద్ధత. టీడీపీ, జనసేన, బీజేపీ... మనది పెద్ద కుటుంబం. రాష్ట్రం కోసం, ప్రజల కోసం అందరూ కలిసి పనిచేయాలి. ఇగోలు వద్దు, ఏదైనా సమస్య ఉంటే మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి. కూటమి ధర్మాన్ని అందరూ పాటించాలి. అహంకారం వద్దు...అహంకారం వల్లే వాళ్లకి 151 - 11 అయ్యాయి. ప్రజల్లోకి చేసిన, చేస్తున్న మంచి పనులు చెబుతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**ప్రజాప్రభుత్వంలో ప్రశాంతంగా జనం :** కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజాప్రభుత్వం రెండేళ్ళు పూర్తిచేసుకుంది. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ప్రశాంతత వచ్చింది. దాడులు లేవు, జేసీబీలు, కబ్జాలు, హత్యలు, బెదిరింపులు, బూతులు కూడా లేవు. రాష్ట్రంలో ఉన్నది ఒక్కటే ప్రశాంతత. ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది...ప్రశాంతంగా ఉన్నారు. మిగతా 2లో...



## 12 ఏళ్ల మోదీ పాలనలో సంక్షేమం.. అభివృద్ధికి పెద్దపీట



- డబుల్ ఇంజన్ సర్కార్‌తో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**తిరుపతి(జర్నలిస్ట్ ఫైల్) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజన్ సర్కార్ భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తూ స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు.

తిరుపతి జిల్లా దామినేడు సమీపంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇతర మంత్రులు, ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులతో కలిసి మాధవ్ పాల్గొన్నారు.


ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వ సుపరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో

## కూటమి పాలనకు ప్రజల మద్దతు మరువలేనిది

### ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

### ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ ముందుకు సాగుతున్న ప్రభుత్వం

### ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** 94 శాతం స్ట్రైక్ రేట్‌తో 164 స్థానాల్లో ఘన విజయం సాధించి ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు తెలుగు ప్రజల రాజకీయ చైతన్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి కేవలం 11 సీట్లు మాత్రమే కేటాయిస్తూ ప్రజలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారని అన్నారు. ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్షలను నెరవేర్చగలదన్న నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి ప్రజలు అవకాశం ఇచ్చారని తెలిపారు. మిగతా 3లో...

## మూడేళ్లూ విద్యుత్ చార్జీల పెంపు లేదు



- రెండేళ్లలో ఒక్క రూపాయి భారం మోపలేదన్న మంత్రి గొట్టిపాటి
- ట్రూ-అప్‌ను ట్రూ-డౌన్‌గా మార్చిన ఘనత కూటమిదేనని వ్యాఖ్య
- విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టామని వెల్లడి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల కాలంలో ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా వచ్చే మూడేళ్లలోనూ ఎటువంటి విద్యుత్ ఛార్జీల పెంపులు, అదనపు భారాలు ఉండవని ఆయన హామీ ఇచ్చారు. మిగతా 2లో...

## మంత్రి సత్యకుమార్ కృషితో... అమెరికా మోడల్ నర్సింగ్ విద్యకు వేదికగా ఏపీ




- నర్సింగ్ విద్యలో సరికొత్త విప్లవం.. అమెరికా తరహా పీజీ కోర్సులకు శ్రీకారం
- రెండేళ్ల రెసిడెన్సీ ప్రోగ్రామ్‌లు.. అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలతో నర్సుల తయారీ
- క్రిటికల్ కేర్ నుంచి ట్రాన్స్‌ప్లాంట్ వరకు.. 10 నూతన నర్సింగ్ పీజీ కోర్సులు
- మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆలోచనలకు ప్రభుత్వ ఆమోదం
- నర్సులను వైద్యులకు దీటుగా తీర్చిదిద్దే దిశగా మంత్రి సత్యకుమార్ కార్యాచరణ

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో అత్యుత్తమ నర్సింగ్ విద్యకు ఆంధ్రప్రదేశ్‌ను కేరాఫ్ అడ్రస్‌గా తీర్చిదిద్దాలన్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంకల్పం కార్యరూపం దాల్చుతోంది. వైద్య రంగంలో నర్సుల పాత్రను మరింత బలోపేతం చేయడంతో పాటు, నర్సులను వైద్యులకు సమానంగా నైపుణ్యం కలిగిన ఆరోగ్య సేవా నిపుణులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 2 లో..

## ప్రజల నమ్మకమే మా బలం



- గెలుపుగా కాదు.. బాధ్యతగా పాలన ప్రారంభించాం
- మేనిఫెస్టో అమలుపై చర్చకు సిద్ధమన్న సీఎం చంద్రబాబు
- కేంద్ర సహకారంతో రాష్ట్ర పునర్నిర్మాణానికి వేగం

**తిరుపతి (జర్నలిస్ట్ ఫైల్) :** 2024 ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గెలుపుగా కాకుండా... బాధ్యతగా భావిస్తూ పాలన మొదలు పెట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనపై ప్రజల్లో నమ్మకం కలిగింది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన కొనసాగిస్తామని సీఎం వెల్లడించారు. శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గం దామినీడులో రెండేళ్ల పాలనపై జరిగిన విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం పేరుతో చేపట్టిన ఈ సభలో పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో మిగతా 2లో...

## అధికారం కాదు... బాధ్యత అప్పగించారు



**తిరుపతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఒక వ్యవస్థ బలహీనపడినప్పుడు కోల్పోయేది డబ్బు కాదు, ప్రజల నమ్మకం. వ్యవస్థ న్యాయం చేయకపోతే అన్నీ సమస్యలే. అహంకారం, విధ్వంసంపై ప్రజాస్వామ్యం సాధించిన చారిత్రక విజయం ఇది" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. కులాలు, ప్రాంతీయత పరిమితులు దాటితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. మిగతా 2లో...

## కార్మిక సంక్షేమానికి పెద్దపీట

- రెండేళ్లలో సంక్షేమ పథకాల పునరుద్ధరణ, సమగ్ర సంస్కరణలు
- డిజిటల్ సేవలు, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం
- కార్మిక భద్రత, ఆరోగ్య రక్షణపై ప్రభుత్వం దృష్టి

8 లో

## వికసిత్ భారత్ నిర్మాణమే మన లక్ష్యం




- నైపుణ్యం కలిగిన యువతతోనే వికసిత్ భారత్ నిర్మాణం
- ఏఐ, సెమీకండక్టర్లు, డేటా సెంటర్లకు సిద్ధమవుతున్న ఆంధ్రప్రదేశ్
- విద్య, ఉపాధి, పెట్టుబడులను అనుసంధానిస్తున్నామన్న మంత్రి లోకేష్

**విశాఖపట్నం (జర్నలిస్ట్ ఫైల్) :** వికసిత్ భారత్ నిర్మాణమే మన లక్ష్యం. నైపుణ్యం కలిగిన మానవ వనరులతోనే పోటీ సామర్థ్యం పెరుగుతుంది. సుసంపన్న భవిష్యత్ కోసం మానవ వనరులపై పెట్టుబడి పెట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్య, డిజిటల్ పరివం–్టన, ఆధునిక సాంకేతికత అంశాలపై విశాఖలోని రాడిసన్ బ్లూ రిసార్ట్ లో జరిగిన 'డీజీ 100ఎక్స్ ఏపీ' (ఐఅస్త్రఅఅ100ఇ ాచీణఎ=ూా ా=ూాణజూాఎ) సదస్సు ముగింపు కార్యక్రమంలో మంత్రి లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మన దేశంలో విద్య, ఆవిష్కరణల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న అత్యుత్తమ మేధావుల మధ్య విశాఖపట్నంలో ఉండటం ఆనందంగా ఉంది. ఈ సభను చూస్తుంటే సంస్థలను తీర్చిదిద్దుతూ, అవకాశాలను సృష్టిస్తూ, ప్రతిభను పెంపొందిస్తూ కోట్లాది భారత యువత జీవితాలను ప్రభావితం చేస్తున్న నాయకులు కనిపిస్తున్నారు. మన పాత్రలు వేర్వేరుగా ఉన్నప్పటికీ.. మన లక్ష్యం ఒక్కటే. బలమైన భారతదేశ నిర్మాణం మన లక్ష్యం. విద్యారంగంలో భాగస్వామ్యం కావడానికి ఇంతకంటే అద్భుతమైన సమయం మరొకటి లేదు. మిగతా 3లో...

### మంత్రి సత్యకుమార్ కృషితో...

## అమెరికా మోడల్ నర్సింగ్ విద్యకు వేదికగా ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి తీసుకున్న కీలక నిర్ణయం రాష్ట్ర వైద్య రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలకనుంది.

అమెరికాలో అమలవుతున్న ఆధునిక నర్సింగ్ విద్యా విధానాలను పరిశీలించిన మంత్రి సత్యకుమార్ యాదవ్.. అక్కడి తరహాలో ప్రత్యేక నైపుణ్యాలతో కూడిన పోస్టు గ్రాడ్యుయేషన్ నర్సింగ్ కోర్సులను రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో రెండేళ్ల కాల వ్యవధితో కూడిన పోస్టు గ్రాడ్యుయేషన్ రెసిడెన్సీ ప్రోగ్రామ్‌లు అందుబాటులోకి రానున్నాయి. ఈ కోర్సుల్లో చేరిన విద్యార్థులు పూర్తిగా ఆసుపత్రి ఆధారిత శిక్షణ పొందడం ద్వారా ప్రాక్టికల్ పరిజ్ఞానం, అత్యవసర వైద్య సేవల నైపుణ్యాలను పెంపొందించుకోనున్నారు.

ఈ నూతన విధానంలో మొత్తం 10 ప్రత్యేక విభాగాల్లో కోర్సులను ప్రవేశపెట్టనున్నారు. నర్స్ ప్రాక్టీషనర్ ఇన్ క్రిటికల్ కేర్ కోర్సు ద్వారా ఐసీయూ, వెంటిలేటర్, అత్యవసర చికిత్సలపై నర్సులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. నెఫ్రాలజీ నర్సింగ్‌లో కిడ్నీ సంబంధిత వ్యాధులు, డయాలసిస్ సేవల్లో నైపుణ్యం కలిగిన నర్సులను తయారు చేయనున్నారు. అనస్థీషియా నర్సింగ్ ద్వారా శస్త్రచికిత్సలకు ముందు, సమయంలో, తర్వాత రోగుల సంరక్షణలో నర్సుల సామర్థ్యాన్ని పెంచనున్నారు.

పీడియాట్రిక్ కేర్ నర్సింగ్‌లో చిన్నారుల వైద్య సేవలు, ఫ్యామిలీ హెల్త్ నర్సింగ్‌లో కుటుంబ ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. జెరియాట్రిక్ నర్సింగ్ ద్వారా వృద్ధుల సంరక్షణకు అవసరమైన ప్రత్యేక వైద్య సేవలపై నర్సులను తీర్చిదిద్దనున్నారు. ట్రామా అండ్ ఎమర్జెన్సీ నర్సింగ్ కోర్సు ద్వారా ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సహాయం అందించే నైపుణ్యాలను అభివృద్ధి చేయనున్నారు.

ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ నర్సింగ్ కోర్సు ద్వారా అవయవ మార్పిడి చికిత్సల్లో రోగుల సంరక్షణ, శస్త్రచికిత్స అనంతర సేవలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. మెంటల్ హెల్త్ అండ్ సైకియాట్రిక్ నర్సింగ్‌లో మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడే రోగులకు సేవలు అందించేలా నర్సులను తయారు చేయనున్నారు. నియోనేటల్ నర్సింగ్ ద్వారా అప్పుడే పుట్టిన శిశువుల సంరక్షణ, ప్రత్యేక వైద్య సేవల్లో నైపుణ్యం కలిగిన నర్సులను తీర్చిదిద్దనున్నారు.

ఈ కోర్సుల అమలుపై ఈ నెల 23న ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొననున్నారు. ఆయా కళాశాలల్లో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థుల సంఖ్య, ప్రత్యేక విభాగాల ఆధారంగా ఒక్కో కళాశాలలో ఒక్కో కోర్సును ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకోనున్నారు.

విశాఖపట్నంలో ఇప్పటికే మానసిక ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఉన్న నేపథ్యంలో అక్కడ నర్స్ ప్రాక్టీషనర్ ఇన్ మెంటల్ హెల్త్ సైకియాట్రిక్ నర్సింగ్ కోర్సును ప్రవేశపెట్టనున్నారు. ఇదే విధంగా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోని కళాశాలల ప్రత్యేకతలకు అనుగుణంగా కోర్సులను అమలు చేయనున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ తీసుకున్న ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ రంగంలో సమూల మార్పులకు దారితీయనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో నైపుణ్యం కలిగిన నర్సింగ్ నిపుణులను తయారు చేయడం ద్వారా రాష్ట్ర వైద్య సేవల నాణ్యత మరింత మెరుగుపడనుంది. భవిష్యత్‌లో ఆరోగ్య రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ కొత్త కోర్సులు కీలకంగా మారనున్నాయి.

## మూడేళ్లూ విద్యుత్ చార్జీల పెంపు లేదు

(మొదటి పేజీ తరువాయి)

గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో విద్యుత్ వ్యవస్థను సర్వ నాశనం చేసిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. ఆర్థికంగానూ దెబ్బతీసి విద్యుత్ వ్యవస్థ మనుగడకే ముప్పు తెచ్చారన్నారు. సీఎం చంద్రబాబు దార్శనికతతో రెండేళ్ల వ్యవధిలోనే విద్యుత్ శాఖను గాడిలో పెట్టామన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నోట్ విడుదల చేశారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన ట్రూ అప్ విధానాన్ని కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్‌గా మార్చి చరిత్ర సృష్టించిందన్నారు. విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం మోపకుండా 13 పైసలు ట్రూ డౌన్ అమలు చేసిన ఏకైక ప్రభుత్వం తమ దేనని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. ఇందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ రంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూనే వినియోగదారులపై అదనపు భారాన్ని మోపకుండా చర్యలు చేపడుతోందని వివరించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించామని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సంప్రదాయేతర ఇంధన రంగంలో 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 6 లక్షల సోలార్ కనెక్షన్లను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. అలాగే, ఆర్డీఎస్ఎస్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ట్రాన్స్‌మిషన్ నష్టాలు తగ్గించడంతో పాటు విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపర్చేందుకు పెద్ద ఎత్తున సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణం చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. దీనితో విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని స్పష్టం చేశారు.



# ప్రజల నమ్మకమే మా బలం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సుపరిపాలనలో భాగంగా అందిస్తున్న సేవలను సభావేదికగా చెప్పారు. ఇక రాష్ట్రాన్ని అన్నివిధాలా ఆదుకుంటున్న కేంద్రం.. చేయూతనందిస్తున్న ప్రధాని మోదీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రెండేళ్ల కాలంలో డబుల్ ఇంజిన్ సర్కార్ చేసిన ప్రగతిని వివరించడంతోపాటు... రాష్ట్రంలో జరుగుతున్న కుట్రలపైనా అప్రమత్తంగా ఉండాలని సీఎం హెచ్చరించారు. ఇక ప్రజా ప్రతినిధులు పెత్తందార్లుగా కాకుండా.. ప్రజా సేవకులుగా మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రెండేళ్ల క్రితం ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని ఇచ్చిన పిలుపునకు మద్దతు పలికారు. 57 శాతం ఓట్ షేర్ తో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. 164 సీట్లతో ఎన్డీఏకు అధికారాన్ని అందించారు. 2024 ఫలితాలను గెలుపుగా కాదు రాష్ట్ర పునర్నిర్మాణానికి అప్పజెప్పిన బాధ్యతగా భావించాం. పాలకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తున్నాం. అధికారం చేపట్టే సమయానికి అన్ని రంగాల్లో సంక్షోభం-వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం రూ. 10 లక్షల కోట్ల అప్పుతో ముగిసింది. కేంద్ర పథకాలను, సాగునీటి పథకాలను నిర్వీర్యం చేశారు. ఇన్వెస్టర్లను వెంటాడి వేటాడి తరిమేశారు. యువత భవిష్యత్తును దెబ్బ తీశారు. ప్రశ్నించిన ప్రజలను వేధించారు. నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పవన్ కల్యాణ్ ను ఇబ్బందులు పెట్టారు. మేం కుంగిపోకుండా, వెనకడుగు వేయకుండా పనిచేసి ప్రజల కోసం నిలబడ్డాం. రాష్ట్ర దుస్థితిని చూసి భయపడకుండా 7 శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవ విషయాలు తెలియచేసాం. ప్రజలు చూపిన విజ్ఞతతో డబుల్ ఇంజన్ సర్కార్ గెలిచింది. రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రజలు విజ్ఞత చూపారు. ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టాం. ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**గత ప్రభుత్వంలో ఎన్నో అవకాశాలను పోగొట్టుకున్నాం :** "2019-24 మధ్య కాలంలో ఐదేళ్ల పాటు ఏపీ అవకాశాల్ని పోగొట్టుకుంది. విధ్వంసాన్ని సరి చేసేందుకు ఒక్కో అడుగూ ముందుకు వేస్తున్నాం. ప్రజల సేవకు పునరంకితం కావడానికే ఈ విజయోత్సవ సభను నిర్వహించుకుంటున్నాం. విమర్శలకు ఆధారాలతో సహా సమాధానం చెప్పే గుండె ధైర్యం ఎన్డీఏ ప్రభుత్వానికి ఉంది. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలన ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. ఇచ్చినట్టే పాలన అందిస్తున్నాం. సూపర్ సిక్స్ తో పాటు మేనిఫెస్టోలో హామీల అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని సాధించాం. ఎన్టీఆర్ భరోసా ద్వారా రూ. 65 వేల కోట్ల పెన్షన్లు, తల్లికి వందనం ద్వారా చిన్నారులకు చదువు చెప్పిస్తున్నాం. స్త్రీశక్తి ద్వారా 71 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించాం. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి రూ. 20 వేలు ప్రతీ రైతుకూ అందించాం. 24 గంటల్లోనే ధాన్యం కొనుగోళ్ల డబ్బులు చెల్లిస్తున్నాం. గీత కార్మికులు, వడ్డెర్లు, అర్చకులు, ఇమామ్ లు, మౌజన్లు ఇలా అందరినీ గుర్తుపెట్టుకుని మరీ సంక్షేమం అందిస్తున్నాం. ఎస్సీ,ఎస్టీ, బీసీల సహా అందరికీ సబ్సిడీపై సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. పీ4 ద్వారా సమాజంలో జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. విద్య వైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ సంజీవని ప్రాజెక్టు చేపట్టాం. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది టీచర్ పోస్టుల భర్తీతో పాటు 5757 మంది కానిస్టేబుళ్లను కూడా నియమించాం. ఉద్యోగులకు 23 నెలల్లో రూ. 21 వేల కోట్ల బకాయిలు చెల్లించాం. అప్పులు చేసే వ్యక్తికి, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిన వ్యక్తికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదు. ఎమ్మార్వో ఆఫీసు, ఆస్పత్రి, మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టుకు పెట్టారు. యావత్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన వ్యక్తికి రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత ఉందా..? మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలు ఆట ఆడిన వ్యక్తులకు ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను, అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. గత పాలకుల హయాంలో పెట్టుబడి దారులు రాష్ట్రం నుంచి పారిపోయారు. మళ్లీ ఏపీ బ్రాండ్ పునరుద్ధరించి పెట్టుబడుల్ని, ప్రాజెక్టుల్ని సాధిస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నాం. వివిధ పారిశ్రామిక పాలసీల ద్వారా పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని కల్పించాం... అందుకే పెట్టుబడులు వస్తున్నాయి. కేవలం 36 రోజుల్లోనే రాయలసీమలోని పుట్టపర్తికి 5వ జనరేషన్ ఫైటర్ జెట్ యుద్ధ విమాన ప్రాజెక్టుకు అనుమతులిచ్చాం. రాయలసీమ ఇక హార్టీ కల్చర్ హబ్. ఇక్కడికే స్పేస్, డ్రోన్, డిఫెన్సు పరిశ్రమలు వస్తున్నాయి. తిరుపతి జిల్లాలో రాయల్ ఎన్ ఫీల్డ్ బుల్లెట్ తయారీ పరిశ్రమ ఏర్పాటు అవుతోంది. కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారు గని నుంచి తవ్వకాలు ప్రారంభం అవుతాయి. గత పాలకులు చేసిన విధ్వంసం నుంచి ఇప్పుడు రాష్ట్రాన్ని నిలబడుతున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ అందించాం. ఏపీని అగ్రస్థానంలో... అందరికీ ఆదర్శంగా నిలిపేందుకు అంతా కలిసి కృషి చేయాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు.

**అభివృద్ధి చేస్తుంటే... అడుగడుగునా అడ్డుకుంటున్నారు :** "రాయలసీమ ప్రాంతంలోని వివిధ ఖనిజాల ద్వారా వేర్వేరు పరిశ్రమలు వస్తాయి. 100 రోజుల్లోనే హంద్రీ-నీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తెచ్చాం. కల్యాణి డ్యామ్ కూడా పూర్తి చేసి శ్రీశైలం మల్లన్న నుంచి తిరుపతి వెంకన్న వద్దకు నీళ్లు తెస్తాం. గత పాలకులు తిరుమల ప్రసాదాన్ని కల్తీ చేసి అపవిత్రం చేశారు. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి పట్ల అపచారం చేసి మన అందరి మనోభావాలను దెబ్బతీసేలా గొడ్డలి పార్టీ ప్రవర్తించింది. తిరుమల జోలికి బ్రిటీషర్లు కూడా వెళ్లలేదు. కానీ గొడ్డలి పార్టీ ఆ దుర్మార్గం చేసింది. ప్రజలకు న్యాయం చేయాలన్నదే జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల లక్ష్యం. విశాఖకు, గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి ఐటీ కంపెనీలు వస్తే, అమరావతికి క్వాంటం వ్యాలీ వస్తోంది. ఏపీకి పరిశ్రమలు రావాలి... మన రాష్ట్రం పురోగతి సాధించాలి. మన యువతకు ఉద్యోగాలు రావాలి. అందుకే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను కూడా మన యువతకు కల్పిస్తున్నాం. అడ్డగోలుగా జిల్లాలను విభజించారు. దానిని సరిచేసి మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేశాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రీసర్వే ప్రక్రియ ద్వారా భూ వివాదాలకు చెక్ చెబుతున్నాం. భూ రికార్డులను ప్రక్షాళన చేసేలా కార్యక్రమం చేపడుతున్నాం. దశాబ్దాలుగా వివాదంలో ఉన్న శెట్టిపల్లి గ్రామంలో భూ వివాదాలకు చెక్ పెట్టాం. చెత్త పన్ను రద్దు చేయటంతో పాటు రాష్ట్రంలో చెత్తను, పరిపాలనలో చెత్తను కూడా తొలగిస్తున్నాం. పరిపాలనకు అడ్డంకులు కల్పించే కొన్ని పాత చట్టాలను రద్దు చేసి పాలనా సమర్థత పెంచుతున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. తొలిసారి ట్రూ డౌన్ చేసి విద్యుత్ ఛార్జీలు తగ్గించాం. రూ. 4,668 కోట్ల భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరించింది. విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని గణనీయంగా తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. 2047 స్వర్ణాంధ్ర దిశగా ఏపీ ముందుకు వెళ్తుంటే గొడ్డలి పార్టీ వెనక్కు లాగే ప్రయత్నం చేస్తోంది. పూర్తి పారదర్శకతతో నిర్ణయాలు తీసుకుంటుంటే లేని పోని దుష్ప్రచారం ఆ పార్టీ చేస్తోంది. గొడ్డలి పార్టీ ఫేక్ న్యూస్ తో విష ప్రచారాలు చేస్తోంది. మద్య నిషేధం చేసి ఓటు అడుగుతానన్న వ్యక్తి ఏం చేశారో అందరికీ తెలుసు. జే బ్రాండ్లతో ప్రజారోగ్యాన్ని దెబ్బతీశారు. మహిళల మంగళసూత్రాలు తెంచారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పి అధికారంలో ఎన్ని వారాలు ఉన్నారో అందరికీ తెలుసు. జాబ్ క్యాలెండర్ అని ఘనంగా ప్రకటించి ఒక్కసారి కూడా విడుదల చేయలేక పోయింది గొడ్డలి పార్టీ. అమరావతిపై ఊసరవెల్లి రాజకీయాలు చేశారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కల ఆటలాడారు. ఇప్పుడు మావిగన్ అంటున్నారు... అది మావిగనో వాటికనో..? వైసీపీ ఫేక్ న్యూస్ ను నమ్ముకుంటే... మేం ప్రజలను నమ్ముకున్నాం. ఫ్రస్టేషన్ తో గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోంది. కూటమిది పాజిటివ్ పాలిటిక్స్... గొడ్డలి పార్టీది పాయిజన్ పాలిటిక్స్. ప్రజా ప్రభుత్వానికి ప్రజలే ఫస్ట్, దేశం- రాష్ట్రమే కూటమి అజెండా. దేశంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి ఆటోమేటిక్ గా జరుగుతుంది. తాము పెత్తందార్లు కాదు, ప్రజలకు సేవకులమనే విషయాన్ని ప్రతి ఒక్క ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలి. ఎన్డీఏ కూటమిపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. రాష్ట్రాభివృద్ధికి ఓ బ్లూ ప్రింట్ మన దగ్గర ఉంది. రెండేళ్ల క్రితం ఇదే రోజు సుపరిపాలనలో ఓ హంబుల్ బిగినింగ్ చేశాం. మేనిఫెస్టో అమలుపై చర్చించడానికి నాతో పాటు ఎన్డీఏ కూటమిలోని ప్రతీ కార్యకర్తా సిద్ధమే. నా దేశం - నా బాధ్యత అనే ఆలోచనతోనే మనం అంతా పని చేయాలి. ప్రజా ప్రభుత్వం అనుక్షణం ప్రజల గురించే ఆలోచిస్తుంది. అభివృద్ధికి, సుపరిపాలనకు పునరంకితం అయ్యేలా సంకల్పం తీసుకుందాం. త్వరలోనే మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించిన ట్రాక్ రికార్డు ప్రజా ప్రభుత్వానిది విధ్వంసం చేసిన రికార్డు గొడ్డలి పార్టీది."అని ముఖ్యమంత్రి దుయ్యబట్టారు.

**దేశానికి దిశా నిర్దేశంలా మోదీ 12 పాలన :** "రాష్ట్రానికి కేంద్రం సహకారం అందిస్తోంది. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా వివిధ అంశాల్లో కేంద్రం అండగా నిలిచింది. ప్రధానిగా నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్నందుకు ఆయనకు అభినందనలు. మోదీ 12 ఏళ్ల పాలన దేశాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించేలా చేసింది.. భవిష్యత్తుకు పునాదులు వేసింది. వరుసగా మూడు సార్లు మోదీకి మద్దతుగా నిలవటం వల్లే దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్తోంది. 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి విముక్తి కల్పించిన నేత ప్రధాని మోదీ. 1.46 లక్షల కిలోమీటర్ల జాతీయ రహదారులు, 160 ఎయిర్ పోర్టులు నిర్మించారు. చంద్రయాన్, గగన్ యాన్ లాంటి ప్రాజెక్టులు దేశప్రతిష్టను పెంచాయి. ఆపరేషన్ సింధూర్ సైనిక శక్తిని ప్రపంచానికి చాటింది. పశ్చిమాసియాలో యుద్ధంతో రకరకాల ఇబ్బందులు వస్తున్నాయి. ప్రధాని మోదీ చేపట్టిన చర్యల కారణంగా అతి తక్కువ ద్రవ్యోల్బణం కలిగిన దేశంగా భారత్ ఉంది."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ప్రభుత్వ పథకాలతో లబ్ది పొందాం: లబ్దిదారులు :** 2 ఏళ్ల పాలన విజయోత్సవ సభ సందర్భంగా వివిధ పథకాల లబ్దిదారులు తాము పొందిన లబ్దిని సభా వేదిక మీద నుంచి వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా తాను పొందిన లబ్దిని.. తన అనుభవాన్ని ఉష అనే యువతి వివరించారు. ప్రకృతి వ్యవసాయంతో తనకు కలిగిన మేలును చంద్రబాబు అనే రైతు చెప్పారు. తన ఐదుగురు పిల్లలకు తల్లికి వందనం నిధులు తన ఖాతాలో జమ అ-య్యాయని.. చక్కగా చదువుకుంటున్నారని తల్లికి వందనం లబ్దిదారు పులిచర్ల నాగమ్మ సంతోషంగా చెప్పారు. తనకు కూటమి ప్రభుత్వం ఇల్లును ఇచ్చిందని నాగమ్మ సభా వేదికగా వెల్లడించింది.

రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వీడియోను ప్రజెంట్ చేశారు. 2 ఏళ్ల కాలంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు, ప్రాంతాల వారీగా జరిగిన అభివృద్ధిని అద్దం పట్టేలా వీడియోను రూపొందించారు. కేంద్రం అందించిన సాయాన్ని... ప్రధాని మోదీ అందిస్తోన్న సహకారాన్ని వివరిస్తూ వీడియోను ప్రజెంట్ చేశారు. స్వర్ణాంధ్ర సాధన దిశగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఎలా పని చేస్తున్నారనే విషయాలను క్రోడీకరిస్తూ వీడియో రూపకల్పన చేశారు. ఈ సభకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు.

# అధికారం కాదు... బాధ్యత అప్పగించారు

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ పునర్నిర్మాణం కోసమే కూటమి ఏర్పడిందని, ఇది అధికారం పంచుకోవడానికి కాదు, బాధ్యతలు పంచుకోవడానికి అని ఆయన చెప్పారు. తిరుపతి జిల్లా దామినేడు సమీపంలో 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' నినాదంతో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

**రాజ్యాంగం చదివాను, వాస్తవాలు తెలిశాయి :** తాను పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టాక రాజ్యాంగం, చట్టాలను క్షుణ్ణంగా చదివానని పవన్ తెలిపారు. ఆ తర్వాత గ్రామాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయో గమనించారు. అప్పుడు ఎన్నో కఠోర వాస్తవాలు తెలిశాయన్నారు. "గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయడానికి కూడా డబ్బుల్లేవని మొదటి సమస్య విన్నాను. గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు ఎప్పుడో ఆగిపోయాయని తెలిసింది. నిధులు లేకపోవడంతో గ్రామస్థాయి పరిపాలన తీవ్రంగా బలహీనపడిందని అధికారులు వాపోయారు. నిధుల కొరతతో పాటు, ఎవరి బాధ్యతలు ఏమిటనే దానిపై కూడా కనీస స్పష్టత లేకపోయింది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**గ్రామాల నుంచే నాయకత్వం రావాలి :** గ్రామస్థాయి వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం అత్యంత నిబద్ధతతో పని చేస్తోందని పవన్ స్పష్టం చేశారు. గ్రామ సమస్యలకు పరిష్కారం ఆ గ్రామంలోనే జరగాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో పూర్తికావాల్సిన పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ మండల స్థాయికి వెళ్లకూడదని స్పష్టం చేశారు. "గ్రామాల నుంచి బలమైన నాయకత్వం రావాలి. అప్పుడే మార్పు మొదలవుతుంది. రైతు ఆశలు, మహిళల ఆత్మవిశ్వాసం, యువత ఉపాధి, ఇవన్నీ గ్రామ పంచాయతీ ద్వారానే ప్రారంభం కావాలి. పంచాయతీరాజ్ సంస్కరణల కోసం గతంలో ఎన్నో కమిటీలు వచ్చాయని పవన్ గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలే అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

"ప్రజలు కేవలం ఓటు మాత్రమే వేయరు. వాళ్లు చరిత్రను కూడా రాస్తారు. ప్రజలు మౌనంగా కనిపించినా సరే, సమయం వచ్చినప్పుడు ఆ చరిత్రను మార్చగలరని నిరూపించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాష్ట్రానికి మళ్లీ కొత్త ఆశలు వచ్చాయి. ఆ తీర్పు రానున్న ఒక తరం భవిష్యత్తుకు గొప్ప నమ్మకం కలిగించింది. ఈ చారిత్రక విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు" అని పవన్ తెలిపారు. జాతీయ రాజకీయాలు, రాష్ట్ర ప్రయోజనాలపైనా పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఎన్నికైన ప్రధానిగా నిరంతరాయంగా సుదీర్ఘకాలం కొనసాగుతున్న నరేంద్ర మోదీకి ఆయన అభినందనలు తెలిపారు. "ఎన్డీయే పక్షాల సమష్టి కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగాం. అయితే, దురదృష్టవశాత్తు స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదం జరిగి 8 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం" అన్నారు. 9వ తేదీన జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసి ఇవాళ జరుపుకుంటున్నామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.



# రూ.లక్ష కోట్లతో మిషన్ రాయలసీమ ప్రాజెక్టు !

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతి వచ్చిన తరువాత నాకు ఒక విషయం గుర్తొచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఇదే చంద్రగిరి గడ్డపై నేను ఒక మాట చెప్పాను. వెంకన్న చాలా పవర్ ఫుల్...అయనతో పెట్టుకోవద్దు... మాడి మసై పోతావు అని జగన్ కి చెప్పాను. ఆయనకి అర్థం కాలేదు..డైరెక్ట్ గా స్వామితోనే పెట్టుకున్నారు. 2024లో ఏం జరిగిందో మీరంతా చూశారు. విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారికి సీమ అంటే ప్రేమ. రాయలసీమకు కరువు వస్తే జోలె పట్టి ప్రజలను ఆదుకుంది ఎన్టీఆర్. తెలుగు గంగ, గాలేరు - నగరి ప్రాజెక్ట్స్ రూపకల్పన చేసింది ఎన్టీఆర్. రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్, శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ,50 హార్స్ పవర్ విద్యుత్, తిరుమలలో నిత్య అన్నదానం ప్రారంభించింది ఎన్టీఆర్.

**రాజకీయాల్లో విరాట్ కోహ్లీ సీబీఎన్ :** రాజకీయాల్లో విరాట్ కోహ్లీ మన సీబీఎన్. అవతల వైపు బౌలర్లు మారతారు తప్ప ఇటు వైపు ఒకే ఒక్క బ్యాట్స్‌మన్ సీబీఎన్. అటువైపు బౌలర్ ఎవరైనా ఇటు సూపర్ సిక్స్ కొట్టేది మాత్రం మన సీబీఎన్. రాయలసీమను రాయల్ సీమగా మార్చేసింది మన సీబీఎన్. అప్పుడు కియా...ఇప్పుడు రాయల్ ఎన్‌ఫీల్డ్. డ్రిప్ ఇరిగేషన్ తో సీమలో బంగారం పండేలా చేసింది మన సీబీఎన్. హంద్రీ - నీవా సుజల స్రవంతి ద్వారా కుప్పానికి నీళ్లు ఇచ్చింది మన సీబీఎన్.

పులివెందులకు కూడా నీళ్లు ఇచ్చింది మన సీబీఎన్. ఇప్పుడు లక్షకోట్లతో మిషన్ రాయలసీమ స్టార్ట్ చేస్తుంది మన సీబీఎన్.

**ప్రజలే వారిని రప్పాడిస్తారు :** 2019 నుండి 2024 వరకు గొడ్డలి పార్టీ అరాచక పరిపాలన మనం చూశాం. బీసీ బిడ్డ అమర్‌నాథ్ గౌడ్ పై పెట్రోలు పోసి చంపేశారు. దళిత వైద్యుడు సుధాకర్ గారిని పిచ్చోడని ముద్ర వేసి చంపేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపేసి డోర్ డెలివరీ చేశారు. అబ్దుల్ సలామ్ కుటుంబంతో సామూహికంగా ఆత్మహత్య చేసుకునేలా చేశారు. కుటుంబాన్ని విడిచి మిస్బా ఆత్మహత్య చేసుకునేలా చేశారు. టీడీపీ జెండా లేకుండా చేస్తాం అన్నారు, ప్రజలే వాళ్ల జెండా పీకేశారు. వై నాట్ 175 అన్నారు. ప్రజాలు టీమ్ 11 ఇచ్చారు. వాళ్లు సిద్ధం అంటే...ప్రజలు యుద్ధం అన్నారు. మమ్మల్ని అసెంబ్లీలో అడుగు పెట్టనివ్వం అన్నారు, ప్రజలే వాళ్లని అసెంబ్లీలో అడుగు పెట్టకుండా చేశారు. ఇప్పుడు రప్పా రప్పా అంటున్నారు -- ప్రజలే రప్పాడిస్తారు.

**రెండేళ్లుగా సుపరిపాలన అందించాం :** ప్రజా ప్రభుత్వం రెండేళ్ళ పాలనలో సుపరిపాలన అందించాం. అన్నీ చేసేశామని కాలర్ ఎగరేయడం లేదు. ఆర్థిక ఇబ్బందులున్నా దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. రూ. 2వేల పెన్షన్ ఒకేసారి రూ. 4వేలకు పెంచాం. అన్నా క్యాంటీన్లు, డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీ, 6వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ, ఇప్పుడు జాబ్ క్యాలండర్ ద్వారా 10,060 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చాం. అదేవిధంగా చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాం. ఆటోవాలా సేవలో, మత్స్యకార సేవలో, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి ఉచిత బస్సు, దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలండర్ల అందజేత, ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం వంటివి అమలు చేస్తూ జనరంజక పాలన అందిస్తున్నాం.

**జగన్ పేరులో జీ అంటే గొడ్డలి! :** ప్రజా ప్రభుత్వ నినాదం ఒక్కటే. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ. దేశంలోకి వచ్చిన ప్రతివందలో 25శాతం పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ కే వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి బడా సంస్థలు ఉత్తరాంధ్రకు క్యూ కట్టాయి. రాజధాని ప్రాంతంలో ప్రతిష్టాత్మకమైన క్వాంటమ్ వ్యాలీ ఆవిష్కృతమవుతోంది. రాయలసీమకు ఎవరూ ఊహించని విధంగా ఫైటర్ జెట్స్ పరిశ్రమను, రాయల్ ఎన్ ఫీల్డ్ ను రప్పించాం. మనది గూగుల్... వాళ్లది గొడ్డలి. మనది ఫైటర్ జెట్స్... వాళ్లది ఫ్యాక్షన్. మనది కియా... వాళ్లది కిడ్నాప్. మనది విశ్వసనీయత... వాళ్లది నేరం. మనది అభివృద్ధి... వాళ్లది విధ్వంసం. మనది బుల్లెట్... వాళ్లవి బూతులు... మనది మహిళలకు 33% రిజర్వేషన్... వాళ్లది సొంత తల్లిని, చెల్లిని గెంటేయడం. జగన్ అనే పేరులో ఉన్న జీ ని జెన్ జీ అనుకుంటున్నాడు. కానీ జగన్ లో ఉన్న జీ అంటే గొడ్డలి.

**ఆయనకు సీసీడీ జబ్బు ఉంది :** జగన్ కి సీసీడీ అనే జబ్బు ఉంది. సీసీడీ అంటే క్రెడిట్ చోరీ డిజార్డర్. మేము కష్టపడి గూగుల్ తీసుకువస్తే... ప్రెస్ మీట్ పెట్టి వాళ్ల వల్లనే గూగుల్ వచ్చింది అని అన్నారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కి వస్తుంది అని పేపర్ లో వస్తే.. రావడం లేదు అని ప్రెస్ మీట్ పెట్టి మరీ చెప్పారు. దాని భూమి పూజ తర్వాత నేనే తెచ్చాను అని ప్రెస్ మీట్ పెట్టి మాట తప్పాడు, మడమ తిప్పాడు. ఇంకా కొంచెం టైమ్ ఇస్తే ఆగస్ట్ 15న ప్రెస్ మీట్ పెట్టి భారత దేశానికి స్వతంత్రం తెచ్చింది మా తాత అని ప్రకటిస్తాడు సీసీడీ జగన్. జగన్ తెచ్చిన కంపెనీలు కొన్ని ఉన్నాయి, అవి ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్.

**అపట్లో టీచర్లు కొట్టారనే జగన్ కు కోపం :** చిన్నపుడు 10వ తరగతి పేపర్ లీక్ లో దొరికితే వాళ్ల టీచర్లు జగన్ ను చితగ్గొట్టారు. అందుకే జగన్ కి టీచర్స్ అంటే కోపం. ఉపాధ్యాయులను మద్యం దుకాణాలు ముందు నిలబెట్టిన చరిత్ర జగన్ ది. మెగా డీఎస్సీ ని అడ్డుకోడానికి 226 కేసులు వేశారు. 150 రోజుల్లో మనం మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 పోస్టులు భర్తీచేశాం. ఇందులో ఏదో జరిగిందని బురద జల్లుతున్నారు. ఈ విషయంలో జగన్ నన్ను, సీబీఎన్ గారిని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగాన్ని ప్రశ్నిస్తున్నారు. రిజర్వేషన్లను ప్రశ్నిస్తున్నారు. జగన్ మీరు ఎన్ని జన్మలు ఎత్తినా డీఎస్సీని ఆపలేరు. నేను పాదయాత్రలో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను. జగన్ కి కనీసం దేశం భక్తి కూడా లేదు. మేము సాగర్ డిఫెన్స్ కంపెనీ తీసుకొస్తే దాని మీద కూడా నకిలీ ప్రచారం చేశారు. సాగర్ రక్షణ సంస్థ దేశ రక్షణ కోసం బోట్లు తయారు చేస్తుంది. కనీసం 1000 మంది మత్స్యకార పిల్లలకు ఉద్యోగాలు కల్పించేందుకు సాగర్ సంస్థను మేము తీసుకొని వస్తే అనేక ఆరోపణలు చేసి ఆ కంపెనీని కూడా తరిమేయాలని ప్రయత్నించారు.

**స్టీల్ ప్లాంట్ ను కాపాడిన చరిత్ర ఎన్డీయేది :** ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఇబ్బందుల్లో ఉంటే రెండుసార్లు కాపాడిన చరిత్ర ఎన్డీయేది. స్టీల్ ప్లాంట్ క్లోజ్ చేసి అక్కడ రాజధాని కడదామనే ఆలోచన మీది. మొన్న స్టీల్ ప్లాంట్ లో ప్రమాదం జరిగింది. కొంత మంది కార్మికులు చనిపోయారు. చనిపోయిన పర్మినెంట్ ఉద్యోగి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం రూ. 2కోట్లు ఇస్తుంది. కాంట్రాక్ట్ ఉద్యోగి కుటుంబానికి ఒకకోటి ఇస్తుంది. అంతే కాకుండా పర్మినెంట్ జాబ్ కుడా మేము ఇస్తున్నాము. ఎవరైనా ఎక్కువ ఇవ్వమని అడగొచ్చు. కానీ, జగన్ కోటి ఇవ్వమని డిమాండ్ చేశారు.

**నమో వల్లే మనకు గౌరవం :** ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మనకి గౌరవం దక్కుతుంది. ప్రపంచం మొత్తం మన దేశం వైపు చూస్తుంది. దానికి కారణం మన గౌరవ ప్రధాని నమో...నరేంద్ర మోదీ గారు. ఆయన రికార్డ్స్ బద్దలు కొట్టడం ఎవరి వల్లా సాధ్యంకాదు. దేశం మొత్తం నమో అంటే నరేంద్ర మోడీ. ఏపీలో మాత్రం నమో అంటే నాయుడుజీ, మోడీజీ. అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్నాయి. కానీ, ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరానికి నిధులు, ఫైటర్ జెట్, ఏ.ఎం.సీ.ఏ ప్రాజెక్ట్ వచ్చాయి. త్వరలో కర్నూలుకి హైకోర్టు బెంచ్ ని డబుల్ ఇంజిన్ బుల్లెట్ సర్కార్ తీసుకురాబోతోందని మంత్రి లోకేష్ చెప్పారు.

# వికసిత్ భారత్ నిర్మాణమే మన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

**నైపుణ్యం కలిగిన మానవ వనరులతోనే పోటీ సామర్థ్యం పెరుగుతుంది :** ప్రపంచం అత్యంత వేగంగా మారుతోంది. కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిశ్రమలను మార్చేస్తోంది. సాంకేతికత ఉద్యోగాలను పునర్ నిర్వచిస్తోంది. అనేక రంగాలు పూర్తిగా కొత్త రూపు దాలుస్తున్నాయి. ఈ వేగవంతమైన ప్రపంచంలో ఏ రాష్ట్రానికైనా, ఏ దేశానికైనా అత్యంత పెద్ద పోటీ సామర్థ్యం భూమి, సహజ వనరులు లేదా మూలధనం కాదు.. ప్రతిభ. అందుకే ఈ చర్చ విశాఖలో జరగడం ప్రత్యేక ఆనందాన్ని కలిగిస్తోంది. దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ దేశంలోని అత్యుత్తమ ప్రతిభను అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ దశాబ్దాలుగా ఐటీ రంగంలో ముందంజలో నిలిచింది. చంద్రబాబు గారు తన తొలి, రెండో పదవీకాలాల్లో చేపట్టిన సంస్కరణల ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా సిలికాన్ వ్యాలీ నుంచి సింగపూర్ వం-కు, లండన్ నుంచి దుబాయ్ వరకు ఎక్కడ చూసినా ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన నిపుణులు.. బృందాలకు నాయకత్వం వహిస్తూ, సంస్థలను నిర్మిస్తూ, పరిశోధనలను ముందుకు తీసుకెళ్తూ, ఆవిష్కరణలకు మార్గనిర్దేశం చేస్తూ కనిపిస్తారు. మన గొప్ప ఎగుమతి ఏదైనా ఉత్పత్తి కాదు. అది మన ప్రజలు. సుసంపన్న భవిష్యత్తును నిర్మించాలంటే వారిపై పెట్టుబడి పెట్టడం మన తొలి బాధ్యత కావాలి.

**విద్య ద్వారానే తదుపరి తరం నాయకులను ప్రేరేపించే అవకాశం :** చాలామంది నన్ను ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగా గుర్తిస్తారు. అది నా ఇండియా హ్యాట్. నేను మరో టోపీ కూడా ధరిస్తాను. దానిని నేను భారత్ హ్యాట్ అని పిలుస్తాను. అదే నా విద్యాశాఖ బాధ్యత. ముఖ్యమంత్రి గారు శాఖల కేటాయింపుల సమయంలో నేను ఏ శాఖను కోరుకుంటానని అడిగినప్పుడు విద్యాశాఖ ఇవ్వాలని కోరాను. ఆ నిర్ణయం వెలువడినప్పుడు చాలామంది విద్యాశాఖ వద్దని వారించారు. సంఘాలు, ఆరోపణలు, ప్రశ్నాపత్రాలు, మూల్యాంకనాలు, వివాదాలు వంటి అనేక సవాళ్లు ఉంటాయని చెప్పారు. నేను మాత్రం అందుకే ఆ శాఖ అంటే ఇష్టం అని చెప్పా. ఎందుకంటే తదుపరి తరం నాయకులను ప్రేరేపించే అవకాశం విద్య ద్వారానే లభిస్తుంది. అందుకే నేను హెచ్ఆర్డీ శాఖను ఎంచుకున్నాను. పిల్లలను నేను హృదయపూర్వకంగా ప్రేమిస్తాను. వారు చూపే ప్రేమ, ఆప్యాయత, నిజాయితీ నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి. అందుకే విద్యారంగం పట్ల నాకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది.

**ఏపీలో నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధానత్య ఇస్తున్నాం :** అయితే నా దృష్టిలో విద్య అంటే కేవలం డిగ్రీ సర్టిఫికేట్ ఇవ్వడం కాదు. జీవితాంతం నేర్చుకునే ప్రక్రియలో



ప్రభుత్వం, మనమందరం కలిసి భాగస్వాములు కావాలి. అందుకే మరో రెండు వారాల్లో నైపుణ్యం పోర్టల్‌ను ప్రారంభించబోతున్నాం. పెద్దఎత్తున నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారుచేయగల రాష్ట్రాలదే భవిష్యత్. అందుకే ఏపీ వృద్ధి వ్యూహంలో నైపుణ్యాభివృద్ధి అత్యంత కీలకమైన అంశంగా ఉంది. మేం నిన్నటి ఉద్యోగాల కోసం విద్యార్థులను సిద్ధం చేయడం లేదు. ప్రస్తుతం సరికొత్తగా అభివృద్ధి చెందుతున్న ఏఐ, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్, డేటా సెంటర్లు, సెమీకండక్టర్లు, అడ్వాన్స్ డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఏరోస్పేస్ వంటి రంగాల కోసం వారిని సిద్ధం చేస్తున్నాం. ఇక్కడే విద్య, ఆర్థికాభివృద్ధి ఒకదానితో మరొకటి అనుసంధానమై ఉంటాయి.

**ఏఐ వల్ల పెద్దఎత్తున ఉద్యోగాల కల్పన :** ఈ రోజుల్లో విశ్వవిద్యాలయాలు కేవలం విద్యను బోధించే సంస్థలు మాత్రమే కాదు. అవి ప్రతిభను తీర్చిదిద్దే కేంద్రాలు, పరిశోధనకు చోదక శక్తులు, ఆవిష్కరణలకు వేదికలు, స్టార్టప్‌ల ఆవిర్భావానికి పునాదులుగా మారాయి. ప్రపంచంలో అత్యుత్తమ విద్యాసంస్థలు టాలెంట్, నాలెడ్జ్, ఎంటర్ ప్రెన్యూర్స్ ను తయారుచేస్తాయి. ఈ మూడు లక్ష్యాలను సాధించగల సంస్థలతో భాగస్వామ్యం వహించడానికి ఏపీ సిద్ధంగా ఉంది. మా లక్ష్యం కేవలం పట్టభద్రులను తయారు చేయడం కాదు.. ప్రపంచస్థాయి పోటీకి తగిన పరిశోధన ఆధారిత, ఆవిష్కరణలతో నడిచే సంస్థలను నిర్మించడమే మా లక్ష్యం. ఏఐ యూనివర్సిటీలను రీప్లేస్ చేయలేదు. అయితే ఏఐను స్వాగతించే యూనివర్సిటీలే భవిష్యత్ ను శాసిస్తాయి. ప్రతి పారిశ్రామిక విప్లవం ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించింది. ఏఐ విషయంలో కూడా అదే జరుగుతుందని నమ్ముతున్నాను. ఏఐ ఆధారిత విద్య, పరిశోధన, పాలన, ఆవిష్కరణలకు ఏపీ ఒక ప్రయోగశాలగా మారాలని కోరుకుంటోంది. ఈ నేపథ్యంలో డేటా సెంటర్లు, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు అత్యంత కీలకమైనవి. ఇకపై దేశ సంపద చమురు నిల్వలతో కాదు.. కంప్యూటింగ్ సామర్థ్యంతో లెక్కిస్తారు. ఆ దిశలో భారతదేశానికి మార్గదర్శకంగా ఆంధ్రప్రదేశ్ నిలవాలని మేము భావిస్తున్నాం. ఈ ప్రయాణంలో ఈ సభలో ఉన్న సంస్థలు కీలకపాత్ర పోషించాల్సి ఉంది.

**స్పీడ్, బ్రాండ్ సీబీఎన్, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఏపీ ప్రత్యేకతలు :** పెట్టుబడిదారులకు అవసరమైన ఎకోసిస్టమ్ ను ఏపీ నిర్మిస్తోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, బ్రాండ్ సీబీఎన్, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఏపీ ప్రత్యేకతలు. వృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ, సమగ్ర అభివృద్ధి వంటి లక్ష్యాల పట్ల ఉమ్మడి నిబద్ధతతో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తున్నాయి. ఈ సమన్వయమే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకమైన ప్రయోజనాన్ని అందిస్తోంది. దాని ఫలితాలు ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తరలివస్తున్నాయి. గూగుల్ సంస్థ భారతదేశంలోనే అతిపెద్ద ప్రత్యక్ష విదేశీ పెట్టుబడి ఏపీలో పెట్టబోతోంది. ఇందుకు కేవలం 13 నెలల సమయం మాత్రమే పట్టింది. ఒక్క జూమ్ కాల్ ద్వారానే ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్ట్ సాధించగలిగాం. నిర్మాణ పనుల ప్రారంభానికి కేవలం 17 నెలలే పట్టింది. ఏపీలో ఫైటర్ జెట్ ప్రాజెక్ట్ కోసం 36 రోజుల్లోనే 600 ఎకరాలు అప్పగించాం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా ప్రాజెక్ట్.

**భారతదేశ పెట్టుబడుల్లో 25శాతం ఏపీకే :** దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25శాతం ఏపీకి వస్తున్నాయి. ఇది యాదృచ్ఛికం కాదు. స్పష్టమైన లక్ష్యం, దూరదృష్టి, వేగంతో ఏపీ ముందుకు సాగుతున్నందునే ఇది సాధ్యమవుతోంది. గాజు తయారీ, డ్రోన్లు, సిమెంట్, ఉక్కు, ఆటోమొబైల్, ద్విచక్ర వాహనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ వంటి అనేక రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయి. ఇటీవల రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా తన తయారీ యూనిట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. విద్య, ఆర్థికాభివృద్ధిని సమాంతరంగా నడిపిస్తున్నాం. ఇవి ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి. ఇదే ఆంధ్రప్రదేశ్‌ను ఇతర రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా నిలబెడుతోంది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల విజయగాథల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని మీ అందరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నా.

**రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధి :** యువతకు అవకాశాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం. ఫిషరీస్, ఆక్వాకల్చర్, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చరింగ్, గ్లాస్ మ్యానుఫ్యాక్చరింగ్, ఫార్మాస్యూటికల్స్, కెమికల్స్, ఏరోస్పేస్, ఎయిర్ క్రాఫ్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, డేటా సెంటర్స్ వంటి క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాం. మీ నుంచి మరింత సూచనలు, సలహాలు కావాలి. ప్రభుత్వంగా మేం కేవలం మార్గదర్శకులం మాత్రమే. ఆవిష్కరణలు, పరిశోధనలను ప్రోత్సహిస్తూ.. భుజం భుజం కలిపి దేశానికి మరింత మెరుగైన సేవలు అందించేలా కలిసి పనిచేయాలని మేం కోరుకుంటున్నాం. ఈరోజు నిర్వహిస్తున్న ఈ సమావేశం ఆ దిశలో తొలి అడుగు మాత్రమే. ఇంకా చాలా దూరం కలిసి ప్రయాణించాల్సి ఉంది. మీ అభిప్రాయాలు, సూచనలను మాతో పంచుకోండి. మాది పారదర్శకమైన ప్రభుత్వం. మీ అభిప్రాయాలను విలువైనవిగా భావిస్తాం.

విద్యార్థులు ఓటమికి కుంగిపోవద్దు. నేను తొలిసారి ఎమ్మెల్యేగా పోటీచేసినప్పుడు ఓడిపోయాను. కానీ వెనక్కి తగ్గలేదు. దానిని పాఠంగా తీసుకున్నా. కసితో పనిచేసి చివరకు ఏపీ చరిత్రలోనే మూడో అత్యధిక మెజార్టీతో విజయం సాధించా. అందుకే మేం కొత్త ఆలోచనలను, సూచనలను స్వాగతిస్తాం. మీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని కోరుకుంటున్నామని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో డీజీ సంస్థ వ్యవస్థాపకులు, సీఈవో హేమంత్ సహల్, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సంగీత రెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఛైర్మన్ శ్రీనిరాజు, వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ డా.శేఖర్ విశ్వనాథన్ తో పాటు విద్యారంగ నాయకులు, వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు, ఛాన్సలర్లు, వైస్ ఛాన్స్ లర్లు, విద్యావేత్తలు, వ్యవస్థాపకులు, పారిశ్రామికవేత్తలు, వివిధ సంస్థల సీఈవోలు, ఎండీలు, సీఎక్స్ వోలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా రూపకల్పనలో బీఎల్ఓలు, సూపర్‌వైజర్ల పాత్ర కీలకం

- **నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి : డీఆర్ఓ ఖాజావలి**

గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్): భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓటర్ల జాబితాను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపడుతున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి తెలిపారు. నిష్పక్షపాతమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బీఎల్ఓ సూపర్‌వైజర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు.

కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్‌లో ఎస్ఐఆర్‌పై ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు




(ఏఈఆర్ఓలు), బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో డీఆర్ఓ ఖాజావలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు కీలక బాధ్యతలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్ల జాబితా నిర్వహణ బాధ్యత బీఎల్ఓలపై ఉంటుందని తెలిపారు. ఎస్ఐఆర్ సమయంలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6, తప్పుల సవరణ కోసం ఫారం-8, ఓటు తొలగింపు కోసం ఫారం-7 దరఖాస్తులను స్వీకరించాలని చెప్పారు. గ్రామాలు, వార్డుల్లో మరణించిన వారి పేర్లు, వలస వెళ్లిన వారి ఓట్లను గుర్తించి నివేదికలు అందించాలని సూచించారు. ఎపిక్ కార్డులను సంబంధిత ఓటర్లకు నేరుగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

బీఎల్ఓ సూపర్‌వైజర్లు తమ పరిధిలోని 10 నుంచి 12 మంది బీఎల్ఓల పనితీరును పర్యవేక్షిస్తారని తెలిపారు. బీఎల్ఓలు సమర్పించే నివేదికలు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఖచ్చితత్వాన్ని నిర్ధారించాల్సిన బాధ్యత సూపర్‌వైజర్లపై ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం నూతన నిబంధనలను బీఎల్ఓలకు వివరించడం, అవసరమైన శిక్షణ ఇవ్వడం, క్షేత్రస్థాయి సమస్యలను ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలకు తెలియజేయడం ముఖ్యమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, తెనాలి ఆర్డీవో రమణి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# కార్డియాక్ అరెస్ట్‌ను జయించి గుండె మార్పిడితో పునర్జన్మ పొందిన యువకుడు

- **ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌లో అరుదైన విజయగాథ**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్ ):** గుండిమెడ వేద ప్రకాష్ అనే 26 సంవత్సరాల యువకుడు జీవితంపై ఎన్నో ఆశలు, ఆశయాలతో ముందుకు సాగుతున్నసమయంలో, కేవలం 23 సంవత్సరాల వయస్సులోనే తీవ్రమైన గుండె వ్యాధి ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చివేసింది.

గత మూడు సంవత్సరాలుగా ఆయనకు నడిచినప్పుడు ఊపిరి అందకపోవడం, గుండె దడ, ఛాతిలో నొప్పి వంటి సమస్యలు కనిపించాయి. మొదట ఇవి సాధారణ అలసటలాగా అనిపించినా, క్రమంగా గుండె పనితీరు తీవ్రంగా బలహీనపడింది.

2023 మార్చిలో ఆయనకు తీవ్రమైన ఛాతి నొప్పి, స్పృహ కోల్పోవడం, చివరకు సడన్ కార్డియాక్ అరెస్ట్ సంభవించింది. అత్యంత క్లిష్ట పరిస్థితిలో వైద్యులు అత్యవసరంగా కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సి.పి.ఆర్.) నిర్వహించి ఆయన ప్రాణాలను కాపాడగలిగారు. కార్డియాక్ అరెస్ట్ నుంచి ప్రాణాలతో బయటపడటం ఆయన జీవితంలో మొదటి పెద్ద విజయం అయింది.

తదుపరి నిర్వహించిన కార్డియాక్ ఎం.ఆర్.ఐ. పరీక్షలో గుండె ఎడమ జఠరిక (లెఫ్ట్ వెంట్రికల్ ) తీవ్రంగా బలహీనపడినట్లు గుర్తించారు. గుండె పంపింగ్ సామర్థ్యం (ఏజెక్షన్ ఫ్రాక్షన్ ) కేవలం 31-35 శాతం మాత్రమే ఉందని తేలింది. సాధారణంగా ఇది 55-60 శాతం మధ్య ఉండాలి. అంటే గుండె శరీరానికి అవసరమైన స్థాయిలో రక్తాన్ని పంపించలేని పరిస్థితికి చేరుకుందని వైద్యులు నిర్ధారించారు. దీనిని డయలేటెడ్ కార్డియోమయోపతి గా గుర్తించారు. అంతేకాకుండా ఆయనకు ప్రాణాపాయమైన గుండె రిథమ్ సమస్యలు కూడా తలెత్తాయి.

అనే ప్రమాదకరమైన గుండె వేగంగా కొట్టుకునే పరిస్థితి ఏర్పడటంతో డి.సి. షాక్ ఇచ్చి గుండె స్పందనను సాధారణ స్థితికి తీసుకువచ్చారు. కరోనరీ యాంజియోగ్రామ్ పరీక్షల్లో ప్రధాన రక్తనాళాల్లో ఎటువంటి బ్లాకులు కనిపించకపోయినా, రక్తప్రవాహం మందగించినట్లు వైద్యులు గుర్తించారు. భవిష్యత్తులో మళ్లీ సడన్ కార్డియాక్ అరెస్ట్ సంభవించే ప్రమాదం



ఎక్కువగా ఉండటంతో, 2024 మే నెలలో ఆయనకు అమర్చారు. ఈ పరికరం గుండె అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు లేదా ప్రమాదకరమైన రిథమ్లోకి వెళ్లినప్పుడు వెంటనే స్పందించి ప్రాణాలను కాపాడుతుంది.

అన్ని రకాల మందులు, చికిత్సలు కొనసాగించినప్పటికీ గుండె పనితీరు గణనీయంగా మెరుగుపడలేదు. గుండె మార్పిడి మాత్రమే శాశ్వత పరిష్కారమని వైద్యులు సూచించారు. ఈ నేపథ్యంలో పలు వైద్య సంస్థలను సంప్రదించినప్పటికీ ఆశాజనకమైన ఫలితం రాకపోవడంతో, చివరి ప్రయత్నంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ గుండె వైద్య నిపుణులను సంప్రదించారు. అనంతరం

జీవన్దాన్ కార్యక్రమం ద్వారా గుండె మార్పిడి కోసం నమోదు చేసుకున్నారు. ఇదిలా ఉండగా, ఆయన ఆరోగ్య పరిస్థితి కారణంగా శరీర బరువు 105 కిలోల వరకు చేరుకుంది. గుండె మార్పిడిశస్త్రచికిత్సకు అనుకూలంగా ఉండేందుకు వైద్యుల సూచన మేరకు కఠిన నియంత్రణ పాటించి తన బరువును 76 కిలోలకు తగ్గించుకోవడం ఆయన సంకల్పబలానికి నిదర్శనం.

**పునర్జన్మగా మారిన అవయవదానం :** ఇలాంటి క్లిష్ట సమయంలో విజయవాడ మాచవరం ప్రాంతానికి చెందిన 17 సంవత్సరాల జీవన్మృతుడైన యువ దాత గుండె అందుబాటులోకి రావడం ఒక అద్భుత మలుపుగా మారింది. ఆ దాత కుటుంబం తీసుకున్న మహోన్నత నిర్ణయం ఈ యువకుడికి కొత్త జీవితాన్ని ప్రసాదించింది.

మే 26, 2026న ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్లో గుండె మార్పిడి శస్త్రచికిత్సకు శ్రీకారం చుట్టారు. అత్యంత నైపుణ్యంతో కూడిన వైద్య బృందం సమిష్టి కృషితో గుండె మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. చిన్న వయస్సులోనే తీవ్రమైన గుండె వైఫల్యాన్ని ఎదుర్కొని, కార్డియాక్ అరెస్ట్ను జయించి, ఏఐసీడి సహాయంతో జీవితం కొనసాగించిన ఈ యువకుడు ఇప్పుడు గుండెమార్పిడి ద్వారా నిజమైన పునర్జన్మను పొందాడు.

**మరో అరుదైన విజయాన్ని సాధించిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్య బృందం:**

ఆస్టర్ రమేష్ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ కార్డియాక్ సర్జన్లు, కార్డియాలజిస్టులు, అనస్థీషియా నిపుణులు, క్రిటికల్ కేర్ వైద్యులు మరియు నర్సింగ్ బృందం సమిష్టి కృషితో గుండె మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైంది.

ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ప్రస్తుతం 6గురు సీనియర్ గుండె శస్త్రచికిత్స నిపుణులు సేవలందిస్తున్నారు.

డాక్టర్ మృత్యుంజయ కుమార్ ఇప్పటి వరకు 25 గుండె మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్ జయరామ్ పాయ్ మత్తు అందించకుండా నిర్వహించే అవేక్ బైపాస్ సర్జరీల్లో విశేష అనుభవం కలిగి వున్నారు. డాక్టర్ శివ ప్రసాద్ అత్యవసర పరిస్థితుల్లో నిర్వహించే ఎమర్జెన్సీ బైపాస్ సర్జరీలు మరియు మినిమల్ ఇన్వేజివ్

కార్డియాక్ సర్జరీలను 1000కు పైగా విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్ అశోక్ కుమార్ మిడ్ క్యాబ్ బైపాస్ మరియు వాల్వ్ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

డాక్టర్ భరత్ సిద్ధార్థ ఒక్క రోజు వయసున్న నవజాత శిశువులకు కూడా క్లిష్టమైన గుండె శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్ శ్రీకాంత్ మహాపాత్ర అన్ని రకాల గుండె శస్త్రచికిత్సల్లో నైపుణ్యం కలిగిన వైద్యులు.

దేశవ్యాప్తంగా ప్రముఖ వైద్య సంస్థల్లో సేవలందించిన ఈ వైద్య బృందం ఒక లక్షా పాతిక వేలకుపైగా గుండె శస్త్రచికిత్సలను నిర్వహించిన అనుభవం కలిగి ఉంది. క్లిష్టమైన శస్త్రచికిత్సల నిర్వహణలో అనుభవజ్ఞులైన ముగ్గురు డీ.ఎం. కార్డియాక్ అనస్థీషియా వైద్య బృందం కూడా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్లో సేవలందిస్తోంది.

ఈ విజయగాథ అవయవ దానం యొక్క గొప్పతనాన్ని సమాజానికి మరోసారి గుర్తుచేస్తూ, “ఒక దానం... మరో జీవితానికి ఆశ” అనే సందేశాన్ని అందించిందని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ మరియు హార్ట్ ఫెయిల్యూర్ & ట్రాన్స్ ప్లాంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు తెలిపారు.

ఈ విజయగాథ స్ఫూర్తితో త్వరలోనే రోగులకు మరింత మెరుగైన అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు “రోబోటిక్ గుండె శస్త్రచికిత్సలు” ప్రారంభించనున్నామని, పూర్తిస్థాయి అత్యాధునిక గుండె వైద్యానికి చిరునామాగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ రూపుదిద్దుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ గుండె మార్పిడి శస్త్ర చికిత్సకు అయ్యే వ్యయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు రమేష్ హాస్పిటల్స్ ట్రస్టు సంయుక్తంగా భరించాయని ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందించినందుకు ధన్యవాదాలు తెలియచేసారు.

ఈ మీడియా సమావేశంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సీనియర్ గుండె శస్త్రచికిత్స వైద్యనిపుణులు డాక్టర్ మృత్యుంజయ కుమార్, డాక్టర్ జయరామ్ పాయ్, డాక్టర్ శివ ప్రసాద్, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ భరత్ సిద్ధార్థ, డాక్టర్ శ్రీకాంత్ మహాపాత్ర, సీనియర్ డి.ఎం. కార్డియాక్ ఎనస్థీషియాలజిస్టులు డాక్టర్ లోగనాథ్ చక్రవర్తి, డాక్టర్ దమ్మాలపాటి పవన్, డాక్టర్ మిట్టపల్లి జీవన్ బాబు, క్రిటికల్ కేర్ వైద్యనిపుణులు డాక్టర్ శిల్పా చౌదరి, కార్డియాలజిస్టులు డాక్టర్ రామారావు, డాక్టర్ రాజారమేష్, డాక్టర్ సాయిప్రసాద్, డాక్టర్ నవీన్, డాక్టర్ వివేక్, డాక్టర్ రతన్ కిరీట్, డాక్టర్ రవిశంకర్, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జ్యోతిప్రకాష్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత పాల్గొన్నారు.

# కూటమి పాలనకు ప్రజల మద్దతు మరువలేనిది

(మొదటి పేజీ తరువాయి)



కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆర్థిక ఇబ్బందులు, సవాళ్లు, ప్రతిపక్ష విమర్శలను అధిగమిస్తూ ప్రజల కోసం ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి నాయకత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, కేంద్రం నుంచి సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

రానున్న కాలంలో కూడా ప్రజల సహకారంతో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. రెండేళ్ల పాలనలో ప్రభుత్వానికి అండగా నిలిచిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# 12 ఏళ్ల మోదీ పాలనలో సంక్షేమం.. అభివృద్ధికి పెద్దపీట



(మొదటి పేజీ తరువాయి)

పాటు ఆంధ్రప్రదేశ్‌లో రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం సాధించిన సంక్షేమ, అభివృద్ధి ఫలితాలను వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్స్ సంస్థలు సుమారు రూ.లక్షకోట్ల పెట్టుబడితో 10 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతుండటం రాష్ట్ర అభివృద్ధికి కీలక పరిణామమని పేర్కొన్నారు.

ప్రధాని మోదీ నాయకత్వంలో పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, జన్ ధన్ యోజన వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు.

దేశంలో జాతీయ రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, డిజిటల్ మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక శక్తిగా ఎదుగుతోందని చెప్పారు. స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో యువతకు అవకాశాలు పెరిగాయని తెలిపారు.

జాతీయ భద్రతలో భారత్ మరింత బలపడిందని, అంతర్జాతీయ వేదికలపై దేశ ప్రతిష్ట పెరిగిందని మాధవ్ పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కూడా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

స్వచ్ఛ భారత్ నుంచి అంతరిక్ష రంగం వరకు ప్రతి రంగంలోనూ దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, నూతన భారత నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని పిలుపునిచ్చారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు నూర్ మస్జీద్‌లో ప్రత్యేక దువా కార్యక్రమం



- **మంత్రి నారా లోకేష్ మైనారిటీ సంక్షేమ కార్యక్రమాలకు ముస్లిం ప్రజల కృతజ్ఞతలు**
- **పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్**

మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్): మంగళగిరి డిపో రోడ్డులోని నూర్ మస్జీద్‌లో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక దువా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

అనంతరం మంగళగిరి నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వ పాలనలో మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం కోసం సొంత నిధులతో మరియు ప్రభుత్వ పరంగా చేపట్టిన పలు కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ముస్లిం ప్రజలకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలోని పలు ఖబర్‌స్తాన్లలో సొంత నిధులతో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. ముస్లిం సమాజ అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలకు ముస్లిం ప్రజల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మొహమ్మద్ ఇబ్రహీం,గుంటూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి పఠాన్ ఖాసీంఖాన్, టీడీపీ సీనియర్ నాయకులు నాగుల్ మీరా, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, గుంటూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ ఖాదర్ వలి (ఫిరోజ్),పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, నియోజకవర్గ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగుల్,స్థానిక ముస్లిం పెద్దలు షంషీర్, పార్టీ నాయకులు షేక్ అలీ,షేక్ జిలాని,కరీముల్లా, షేక్ హుస్సేన్ కొత్తపేట,షేక్ అమీర్,ఎండీ రఫీ,ఎండి షరీఫ్, పఠాన్ ఫిరోజ్ ఖాన్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా : మేయర్ మహంకాళి స్వామి



రామ్ మందిర్ ఏరియా, జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్): ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా వార్డు సందర్శన కార్యక్రమాన్ని చేపట్టినట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా గురువారం నగర పాలక సంస్థ 32వ డివిజన్ భీమునిపట్నం తదితర ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మున్సిపల్ కమిషనర్ జె. అరుణ శ్రీ, స్థానిక కార్పొరేటర్ తోట మమతా కుమార్‌లతో కలిసి మేయర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఉపరితల కాలువల్లో పూడుకుపోయిన మట్టిని యంత్రాలు, కార్మికుల సహాయంతో తొలగించి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టారు. అలాగే రహదారులకు అడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలు, పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు, పొదలను తొలగించారు. అనంతరం మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, ఏళ్ల తరబడి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మూడు నెలల క్రితం ప్రారంభించిన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను నిరంతరాయంగా కొనసాగిస్తామని తెలిపారు. ఒకవైపు డివిజన్‌ను అందంగా తీర్చిదిద్దేందుకు కృషి జరుగుతుండగా, మరోవైపు ప్రజలు రోడ్లు, కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. స్వచ్ఛ రామగుండం లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గత అనుభవాల ఆధారంగా ప్రాధాన్యతా క్రమంలో కాలువల పూడికతీత పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఏఈలు తేజస్విని, మనోజ్, టీపీఎస్ నవీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభా పతాకం





**-రాష్ట్ర ద్వితీయ ర్యాంక్ సాధించిన వైభవి**

**రాయికల్, జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) :** ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెం టరీ పరీక్ష ఫలితాలలో రాయికల్ మండలం ఇటిక్యాల తెలంగాణ మోడల్ స్కూల్ - జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని మామిడాల వైభవి 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ను కైవసం చేసుకుంది. అలాగే బైపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని కంబం దీపిక 440 మార్కులకు గాను 426 మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చిందివిద్యార్థినుల ఈ విశిష్ట విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఇటిక్యాల గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ పాఠశాల ప్రిన్సిపాల్ పూదరి నర్సయ్య విద్యార్థినులను అభినందించి, వారి భవిష్యత్ విద్యాభ్యాసంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు

## ప్రభుత్వ పరిపాలన వైఫల్యాలను నిరసిస్తూ వెన్నుపోటుకురెండేళ్లు కార్యక్రమం జయప్రదం చేయండి

**-మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి**




**తనకల్లు, జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) :** కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ బిఎస్ మక్బూల్ అధ్యర్యంలో కదిరి నియోజకవర్గం లో నిరసన కార్యక్రమంతనకల్లు మండలం వైఎస్ఆర్సిపి సభ్యులు శుక్రవారం ఉదయం9:00 గంటలకు తనకల్లు లోని చౌడేశ్వరి దేవస్థానం దగ్గరికి చేరుకొా న వలెను. రాష్ట్రంలో అధి కారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా అప్రజాస్వామ్య, అనైతిక పరిపాలన కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి, రాష్ట్ర వనరుల దోపిడీకి పాల్పడుతోంది. పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ పరిపాలనా వైఫల్యాలను నిరసిస్తూ "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహి స్తున్నాము. ఈ నేపథ్యంలో, జూన్ 12వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు మన ఇంచార్జ్ బిఎస్ మక్బూల్ అన్న గారి ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గ కేంద్రంలో వేమారెడ్డి సర్కిల్ నుండి భారీ ర్యాలీ నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. కావున తనకల్లు మండల వైఎస్ఆర్సిపి జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు,వివిధ అనుబంధ కమిటీ అధ్యక్షులు సభ్యులు ప్రజలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటున్నాము

## గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఏఎంసీ చైర్మన్ రాముల గౌడ్



**పెగడపల్లి, జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణ ప్రజా ప్రభు త్వం ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ వినియోగిం చుకోవడానికి మరోసారి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజా ప్రభుత్వం అవకాశం కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు పెగడపల్లి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి, కాంగ్రెస్ పార్టీజిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వినియోగదారులు గత రెండు సంవత్సరాల క్రితం ప్రజాపాలన దరఖాస్తు చేసుకొని ఆన్లైన్లో సమస్యలు ఉండి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందని గృహ విద్యుత్ వినియోగదారులు, నూతనంగా రేషన్ కార్డు వచ్చిన వారు 200 యూనిట్లకు ఉచితంగా రావడానికి దరఖాస్తు చేసుకునే వారందరూ పెగడపల్లి విద్యుత్ సబ్ స్టేషన్, బతికే పెల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు విజయభాస్కర్, కిషన్, మహేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ




**శేరిలింగంపల్లి, జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) :** తెలం గాణ ప్రభుత్వం రూ. 550 కోట్లతో ఇంటర్ విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలను బీహె చ్ఈఎల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రియదర్శిని, కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక కౌన్సిలింగ్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని, గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ జీవితాలను నాశనం చేసు కోవద్దని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లా డుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ అత్యంత కీలకమైనదని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు స్నాక్స్, మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తోందని, ఈ విద్యా సంవత్సరం నుండి కళాశాలలో ఏఈసీ , ఎంపీహెచ్‌డబ్ల్యూ-ఎఫ్ కోర్సులను నూతనంగా ప్రవేశ పెడుతు న్నామని తెలిపారు. కళాశాలలో డిజిటల్ బోర్డుల ద్వారా ఆధునిక విద్యాబోధన అందిస్తూ, వాటి ద్వారానే ఈఏపీసెట్ జేఈఈ, నీట్, క్లాట్ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ ఇస్తున్నామని వివరించారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ప్రథమ సంవత్సరంలో 450, ద్వితీయ సంవత్సరంలో 480 అడ్మిషన్లు జరిగాయని, విద్యార్థిని విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా కల్పించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలోపాల్గొన్న వైసీపీ నాయకులు







**తనకల్లు, జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) :** తనకల్లు గ్రామంలో బూత్ లెవెల్ ఆఫీసర్ (BLO) ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా బూత్ నెంబర్ 238, 239, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్నా వైస్సార్సీపీ నాయకులు, బి ఎల్ ఏ , తనకల్లు వైస్సార్సీపీ గ్రామ పంచాయతీ వింగ్ సెక్రటరీ ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర, తనకల్లు వైస్సార్సీపీ గ్రామ పంచాయతీ యూత్ లీడర్ భావజాన్, తనకల్లు గ్రామపంచాయతీ వైస్సార్సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హరి నాథ్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు

## లారీ ఢీకొని ట్రాక్టర్ డ్రైవర్ మృతి







**-అర్ధరాత్రి ప్రమాదం ఒకరు మృతి**

**తాండూర్, జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) :** తాండూర్ మండలం బోయపల్లి బోర్డు గ్రామ శివారులో జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందినట్లు ఎస్ఐ ప్రసాద్ రావు తెలిపారు. అయన తేలిపిన వివరాల ప్రకారం, మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని వాల్మీకి నగర్‌కు చెందిన ముస్కీ రాజశేఖర్ (19), తాండూర్‌కు చెందిన బొల్లి తిరుపతి (50) అనే ఇద్దరు వేర్వేరు ట్రాక్టర్లతో మంచిర్యాల ముల్కల ఆన్‌లైన్ ఇసుక కోసం వెళ్తున్నారు. అదే సమయంలో ఆసిఫాబాద్ వైపు నుంచి మంచిర్యాలకు అతివేగంగా వస్తున్న లారీ రెండు ట్రాక్టర్లను వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ముందు వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ ముస్కీ రాజశేఖర్ కింద పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. లారీ డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యమే తన కొడుకు మరణానికి కారణమని, డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని తండ్రి రాజలింగు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజలింగు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్ రావు తెలిపారు

# కామదేను కళాశాల విద్యార్థి ఘనత

రాష్ట్ర స్థాయి ర్యాంకుతో మెరిసిన యశ్వంత్.




నిజామాబాద్ రూరల్ సిరికొండ జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో నిజామబాద్ రూరల్ పరిధిలోని సిరికొండ మండలం మైలారం గ్రామానికి చెందిన డి. యశ్వంత్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. కామదేను జూనియర్ కళాశాలలో ఎంపీసీ (ఫ్రీజ) మొదటి సంవత్సరం చదువుతున్న యశ్వంత్.. వార్షిక పరీక్షల్లో 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు. యశ్వంత్ సాధించిన ఈ అసాధారణ ఘనతపై కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, పట్టుదల, అధ్యాపకుల సరైన మార్గదర్శకత్వం వల్లే యశ్వంత్ ఈ విజయాన్ని అందుకున్నాడని వారు కొనియాడారు. ?మండలానికి, గ్రామానికి మంచి గుర్తింపు తెచ్చిన యశ్వంత్‌ను మైలారం గ్రామ ప్రజలు, విద్యార్థి తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో యశ్వంత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుపేద బహుజన బిడ్డను ప్రభుత్వమే ఆదుకోవాలి

– కత్తి నెహ్రూ గౌడ్. బహుజన కులాల సమన్వయకర్త

ఖమ్మం, జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) : బహుజన బిడ్డ ముక్కుపచ్చల్లారని 12 సంవత్సరాల ఆడబిడ్డపై




అఘాయిత్యానికి పాల్పడి నేరం తన మీద పడకుండా ఉండేందుకు ఆ అమ్మాయిని బిల్డింగ్ మీద నుంచి కిందికి పడేసిన ఆ క్రూరమైన మృగాన్ని శిక్షించాలని బహుజన కులాల సమన్వయ కర్త కత్తి నెహ్రూ గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆ చిన్నారి బాల్యాన్ని కోల్పోయి జీవితమే హృదయ విదారకంగా గడిపే ఆ భవిష్యత్తు ఊహించుకుంటూనే చాలా బాధగా ఉంది అని ఆయన తెలిపారు. ఆ అమ్మాయి భవిష్యత్తుకి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని. వైద్యానికి అమ్మాయి భవిష్యత్తు కోసం బహుజన నిరుపేద బిడ్డని ఆదుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఇలాంటివి చేయాలంటే సమాజంలో ఒక భయం కలగాలని ,లేనియెడల ఆడపిల్లలు స్వేచ్ఛగా జీవించలేరని ఆ భద్రత భరోసా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని కత్తి నెహ్రూ గౌడ్ అన్నారు.రాజకీయాలకు అతీతంగా యువకులు ,మేధావులు, సమాజ శ్రేయస్సు కోరే సోషల్ యాక్టివిస్టులు .ఆదర్శ మహిళా ప్రతినిధులు బహుజన సంఘాలు బాధ్యులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా నగరం యొక్క విశిష్టతను కాపాడాల్సిన బాధ్యత కూడా మనందరిపై ఉందని వారన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులుగా వినోద.... వెంకటేశ్వర్లు





తిరుమలయపాలెం జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గా వెదుళ్ల చెరువు సర్పంచ్ అరెంపల వినోద నెర్సుల వెంకటేష్ ఎన్నిక ముదిగొండ మండలం లో వెంకటాపురం గ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా మహాసభల జరిగాయి ఈ మహాసభలకు 1000 మంది ప్రతినిధులు హాజరవడం జరిగింది ఈ యొక్క ప్రతినిధుల మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీ సభ్యులుగా వేదుళ్ళ చెరువు సర్పంచ్ అరెంపల వినోద నెర్సుల వెంకటేశ్వర్లు ఎన్నిక గాటం జరిగింది వీరు ఎన్నిక కావడం పట్ల మండల వ్యవసాయ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# మారుమూాల పల్లెలకూ ఆర్టీసీ సేవలను విస్తరించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) : విద్యార్థులకు,ప్రజలకు,రైతులకు రవాణా వసతి మెరుగుపర్చేందుకు వీలుగా మారుమూల ప్రాంతాలకు సైతం ఆర్టీసీ సేవలను విస్తరించాలని,ప్రజలు రాకపోకలు సాగించే రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులను ఆదేశించారు.ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండడం లేదని పలువురు ప్రజావాణిలో ఫిర్యాదులు చేయడం,ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో ఆర్టీసీ బస్సు సర్వీసుల కోసం ప్రజల నుండి విజ్ఞప్తులు రావడాన్ని దృష్టిలో పెట్టుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఐ.డీ.ఓ.సీలో ఆర్టీసీ అధికారులు,మండల పరిషత్ అధికారుల(ఎం.పీ.ఓ)తో ఉమ్మడి సమావేశం నిర్వహించారు.ఆయా మండలాల పరిధిలో ఆర్టీసీ బస్సు సర్వీసులు అవసరమైన మారుమూల గ్రామాలు,తండాల వివరాలను ఎం.పీ.ఓల ద్వారా సేకరించి,ఆ జాబితాను ఆర్టీసీ అధికారులకు అందజేయించారు.ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఆయా ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని కలెక్టర్ సూచించారు.ప్రజల రాకపోకలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడపడం వల్ల అటు ప్రజలకు రవాణా సౌలభ్యం ఏర్పడడంతో పాటు ఆర్టీసీ సంస్థకు కూడా తగిన ఆదాయం సమకూరుతుందని అన్నారు.ప్రస్తుతం పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయని,ఖరీఫ్ సీజన్ పంటలు విత్తుకునేందుకు రైతులు ఎరువులు,విత్తనాలు,క్రిమి సంహారక మందుల కోసం రాకపోకలు సాగిస్తారని,ప్రజలు తమ దైనందిన అవసరాల కోసం రవాణా వసతిపై ఆధారపడతారని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా నివాస ప్రాంతాలు,మారుమూల గ్రామాలకు కొత్తగా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడిపించాలని,అవసరమైన చోట ప్రయాణికులు,ప్రజల రద్దీని బట్టి బస్సు ట్రిప్పుల సంఖ్యను పెంచాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్టీసీ అధికారులకు సూచించారు.ఎం.పీ.ఓలు ప్రతిపాదించిన జాబితాను పరిశీలించి,అవసరం ఉన్న అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.కొత్తగా ఏర్పడిన నివాస ప్రాంతాల ప్రజలకు కూడా రవాణా వసతి ఉండాలన్నారు.ప్రతిపాదిత రూట్లలో వచ్చే సోమవారం నుండి ఆర్టీసీ బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని,పక్షం రోజుల తరువాత తాను మరోమారు సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,ఆర్టీసీ ఆర్.ఎం మూర్తి,డిప్యూటి ఆర్.ఎం మధుసూదన్,డిపో–1 మేనేజర్ ఆనంద్,అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకరన్న కృషితోనే డంపింగ్ యార్డ్ పీడ విరగడయింది

ఈ ప్రాంత ప్రజలుగా ఆయనకు రుణపడి ఉంటాం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

షాద్నగర్ నియోజకవర్గం జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన కృషివల్లే డంపింగ్ యార్డ్ పీడ విరగడైందని కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు.డంపింగ్ యార్డ్ సిద్దాపూర్ కు వస్తుందని తమకు పత్రికల ద్వారానే తెలిసిందని శేఖర్ రెడ్డి చెప్పారు.అప్పటి నుంచి తాము ఎమ్మెల్యే పై ఎంతో ఒత్తిడి తెచ్చామని అన్నారు. అయిన ఎమ్మెల్యే ఎంతో ఓపికగా మా సమస్యను పరిష్కరించాలని ఈ పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఆయనకు రుణపడి ఉంటారని చెప్పారు.ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ గెలవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని చెప్పారు.లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టుతో సహా డంపింగ్ యార్డ్ సమస్య కూడా శంకరన్న వల్లే పరిష్కరించబడిందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాటు వల్లే డంపింగ్ యార్డ్ సమస్య వచ్చి పడిందని డంపింగ్ యార్డ్ జేఏసీ అధ్యక్షుడు అంబటి ప్రభాకర్ అన్నారు.టీజీఐసీకి ఈ ప్రాంత రైతులు భూములు ఇచ్చినప్పుడు అందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వం జనరల్ అని రాయడం వల్లే



డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వచ్చిందని చెప్పారు. అప్పుడే ఈ భూములు వేటి కోసం కేటాయిస్తున్నాము ఆ ప్రభుత్వం చెప్పి ఉంటే ఈ గందరగోళం ఉండేది కాదన్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలందరూ పొల్యూషన్ లేని పరిశ్రమలు పెట్టాలని కోరుకుంటున్నామని ఆయన చెప్పారు.

కావాలనే ప్రతిపక్షాలు కాంగ్రెస్పై బురద చల్లాయి

సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్

ప్రతిపక్షాలు కాంగ్రెస్పై డంపింగ్ యార్డ్ విషయంలో లేనిపోని నిందలు మోపారని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ విమర్శించారు. ప్రభుత్వంలో కాంగ్రెస్ ఉన్నందున కాంగ్రెస్పై ఏ ఆరోపణలు చేసిన నిజమవుతాయని వారు నమ్మారన్నారు.కానీ ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ పరిష్కరించిందని చెప్పారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు అనవసర నిందలను కాంగ్రెస్ పార్టీపై వేయొద్దని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమార స్వామి గౌడ్, సర్పంచులు గోవింద్ నాయక్, మంకాల శ్రీశైలం,మాజీ ఉపసర్పంచ్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య,ఆకుల జ్ఞానేశ్వర్, సిద్ధు గౌడ్, విశాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరాల అభివృద్ధి పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రులు

న్యూఢిల్లీ, (జర్నలిస్ట్ ఫైల్) : దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఇంజన్లుగా ఉన్న ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలో 'ఎం–6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ 6 మహానగరాల అభివృద్ధి కోసం రూ. 6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేటాయించాలని సూచించారు. ఈ నగరాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కోసం ఒక్కో నగరానికి రూ. 1 లక్ష కోట్ల చొప్పున అందించాలని కోరారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరుతూ సమావేశంలో పలు ప్రతిపాదనలు చేశారు.రాష్ట్రపతి భవన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ అభివృద్ధి, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించడంపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కుల గణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను సమావేశంలో వివరించారు.తెలంగాణ సమగ్రాభివృద్ధికి రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో 2వ దశ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవనం, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు మద్దతు, హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు వంటి అంశాల్లో సహకారం అందించాలని కోరారు. దేశం ప్రగతి సాధించడానికి విద్య, వైద్యం బలమైన పునాదిగా నిలుస్తాయని ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యా విప్లవం, నైపుణ్యాభివృద్ధి, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న వికసిత్ భారత్–2047 లక్ష్యాన్ని సాధించాలన్నా, దేశంలోని ప్రతి విద్యార్థికి, పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఉద్ఘాటించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధి అని, ప్రజలను ఆర్థిక శక్తులుగా, దేశ నిర్మాతలుగా తీర్చిదిద్దడంలో విద్య, ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం 2024లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే



లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.55 కోట్ల మంది, 242 కులాలకు చెందిన ప్రజల వివరాలను సేకరించిన ఈ సర్వేలో ఆర్థిక స్థితిగతులు, భూమి కంటే విద్య.. సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తున్న ముఖ్యమైన అంశంగా వెల్లడైందన్నారు. అందుకే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య అందించడం ద్వారా మాత్రమే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించవచ్చని చెప్పారు. ఈ ప్రాధాన్యత నేపథ్యంలోనే విద్యా శాఖను స్వయంగా తానే నిర్వహిస్తున్న విషయాన్ని, విద్యా రంగంలో తీసుకురావలసిన సంస్కరణలను ప్రస్తావించారు. "గడచిన 75 ఏండ్లలో ఉచిత విద్య అందించేందుకు అందరూ ప్రయత్నించారు. కానీ నాణ్యమైన విద్యను అందించడం ఒక సవాలుగా మారింది. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టింది" అని పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, పాఠశాల బస్సులు, క్రీడా సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందిస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో చదివే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. తెలంగాణలో నిర్మించే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు కులాల మధ్య గోడలు కూల్చివేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. సమాజంలో సమానత్వం పెంపొందించేందుకు ప్రతి నియోజకవర్గంలో ఈ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకోవడం, కలిసి జీవించడం ద్వారా కుల వివక్ష తగ్గుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.దేశంలో ఏ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి అయినా, అధికారులైనా తెలంగాణలోని యంగ్ ఇండియా స్కూల్స్ సందర్శిస్తే సంతోషిస్తామని చెప్పారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో యువతకు కొత్త నైపుణ్యాలు అవసరం. తయారీ రంగం, సేవారంగాల్లో భారీ ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్వే, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.యువతకు ప్రపంచ స్థాయి శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు యూనివర్సిటీ నిర్వహణలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలుగా మార్చేందుకు భాగస్వామ్యం కుదుర్చుకున్నాం. టాటా సంస్థ రూ.2,100 కోట్ల పెట్టుబడి పెడుతుందని అన్నారు. 'తెలంగాణ రైజింగ్' విజన్‌లో భాగంగా 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉన్నత విద్య, పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌ల అభివృద్ధికి తెలంగాణ కేంద్రంగా మారుతోందన్నారు.ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, ఐఎస్‌బీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఉన్నాయని గుర్తుచేస్తూ, హైదరాబాద్‌కు ఐఐఎం కూడా రావాల్సిన అవసరం ఉందని దాని ఆవశ్యకతను వివరించారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తెలంగాణకు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ఈ దిశగా యూనివర్సిటీ ఆఫ్ లండన్ హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పారు. దేశ ప్రజల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెడితే ప్రపంచంలోనే అత్యుత్తమ దేశంగా భారత్ అవతరిస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# అక్రిడేటెడ్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

– మంత్రి పొంగులేటి హామీని అమలు చేస్తూ ఉత్తర్వులు

– జిల్లా విద్యాశాఖ అధికారులతో టీడబ్ల్యూజేఎఫ్ నేతల భేటీ



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ – హెచ్ – 2843) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించారు. అక్రిడేటెడ్ జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ పర్యవేక్షకులు ఏ, ఇన్ చార్జి డీఈవో శ్రీనివాస్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. అక్రిడేటెడ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఈనెల 8వ తేదీన ఇచ్చిన వినతిపత్రంపై పాఠశాల, ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గతంలో వివిధ జర్నలిస్టు యూనియన్ లు ఫీజు రాయితీపై వినతిపత్రాలు ఇచ్చి అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి యూనియన్ ల పేరుతో జారీ చేయించుకున్న సర్క్యులర్లను విద్యాశాఖ అధికారులు రద్దు చేశారు. ఏ యూనియన్ లతో సంబంధం లేకుండా అక్రిడేటెడ్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ గురువారం తాజా ఉత్తర్వులు ఇచ్చారు. డీపీఆర్వో సంబంధిత సర్క్యులర్లను మీడియాకు గురువారం విడుదల చేశారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉత్తర్వులు సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు హామీ ఇచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారులను కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, కెమెరా మెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్, జిల్లా నాయకులు యాకేష్, షేక్ జానీపాష, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పుల రాంబాబు, చక్రవర్తి, దేవేందర్, షకీల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు ,విత్తనాల దుకాణాల్లో తనిఖీలు

మండల వ్యవసాయ అధికారి నవ్య



మంథని, జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) : మంథని మండల పరిధిలోని పలు ఎరువులు, విత్తన దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి నవ్య గురువారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్స్ ను, విత్తనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రైతులకు కావలసిన విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే విత్తనాలను కానీ, ఎరువులను కానీ అధిక ధరలకు విక్రయించిన పాత ఎరువులను పెరిగిన ధరలకు విక్రయించిన, నాణ్యతలేని విత్తనాలను అమ్మిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# లే అవుట్ ఓపెన్ స్పేస్‌లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

బడులు,అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

ప్రమాదాలు జరుగకుండా పాడుబడిన బావులను పూడ్చివేయించాలి

ఎం.పీ.ఓలతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) : లే అవుట్ ప్లాట్లకు సంబంధించిన ఓపెన్ స్పేస్‌లలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.నిబంధనలను అతిక్రమిస్తూ ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం మండల పంచాయతీ అధికారుల (ఎం.పి.ఓలు)తో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.లే అవుట్‌లలో ప్రజా అవసరాల కోసం 10 శాతం మేరకు కేటాయించబడిన ఓపెన్ స్పేస్‌లు,పార్కులు,ఇతర సామూహిక వినియోగ స్థలాలను పరిరక్షించడం అధికారులు,స్థానిక సంస్థల బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు.నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా వాటిని వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎం.పీ.ఓలను ఆదేశించారు.పలుచోట్ల ఓపెన్ స్పేస్ లలో నిర్మాణాలు జరుగుతున్నాయని తనకు ఫిర్యాదులు వస్తున్నాయని,సంబంధిత ఎం.పీ.ఓలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నిబంధనలు అతిక్రమిస్తూ నిర్మాణాలు చేపట్టే వారిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదని,అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని సూచించారు.ఈ విషయంలో నిర్లక్ష్యం వహించినా,అవకతవకలకు ఆస్కారం కల్పించినా సంబంధిత మండల పంచాయతీ అధికారులు,పంచాయతీ కార్యదర్శులపై వేటు తప్పదని కలెక్టర్ హెచ్చరించారు.ప్రతి మండలంలో లే అవుట్ ఓపెన్ స్పేస్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని,ఎక్కడైనా ఆక్రమణలు లేదా అనధికార నిర్మాణాలు గుర్తిస్తే వెంటనే నోటీసులు జారీ చేసి,నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.కాగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పాములు,తేళ్ళు,ఇతర విష కీటకాల బారిన పడి విద్యార్థులు ప్రమాదాలకు లోను కాకుండా బడులు,అంగన్వాడి సెంటర్ల పరిసరాలలో పిచ్చి మొక్కలు,ముళ్ళ పొదలు వంటివి ఉన్నట్లయితే వెంటనే వాటిని శుభ్రం చేయించాలని అన్నారు.సర్పంచ్ లు,ఇతర స్థానిక ప్రజాప్రతినిధులను,ప్రజలను భాగస్వాములు చేస్తూ అవసరమైతే శ్రమదానం చేపట్టాలని సూచించారు.అదేవిధంగా ఎక్కడైనా నిరుపయోగంగా పాడుబడిన బావులు ఉంటే,తక్షణమే వాటిని పూడ్చివేయించాలని,ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.అపరిశుభ్ర పరిసరాల వల్ల ఎక్కడైనా విద్యార్థులు ఎవరైనా ప్రమాదానికి గురైతే సంబంధిత ఎం.పీ.ఓలు,పంచాయతీ కార్యదర్శులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

# బస్తీ ధవాఖాన ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) : సీతారాం నగర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగారంలో గల బస్తి దావకానను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీ దవాఖానల్లో ప్రస్తుత సీజన్ లో ఎదురయ్యే ప్రజారోగ్య సమస్యలైన వడదెబ్బ మొదలగు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,సరిపడా మందులను ఉంచుకోవాలని ముఖ్యంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను వడదెబ్బకు గురయ్యే ఆస్కారం ఉన్నటువంటి చిన్నపిల్లలు,గర్భిణీ స్త్రీలు వయోవృద్ధులు ఇతర దీర్ఘకాల వ్యాధుల వారిని,ప్రత్యేక శ్రద్ధతో వడిదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు రిజిస్టర్ను,ఓపి రిజిస్టర్,మందుల స్టాకు రిజిస్టర్ వివిధ రకాల రిజిస్టర్ లను రిపోర్టులను తనిఖీ చేశారు.ఉద్యోగులందరూ సమయపాలన పాటించి సమయానికి హాజరుకావాలని,నియమ నిబంధనలు ఉల్లంఘించి విధులకు గైర్హాజరయ్యే ఉద్యోగులకు శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఉపకేంద్ర పరిధిలో కేటాయించినటువంటి లక్ష్యాలను 100% పూర్తి చేయాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని కోరారు.తనిఖీ సమయంలో బస్తీ దవాకానా వైద్యులు శాదాబ్,నర్సింగ్ ఆఫీసర్ ఉన్నారు.

# గేదెలు డీకొని సెక్యూరిటీ గార్డు కు తీవ్ర గాయాలు

- పట్టించుకోని మార్కెట్ శాఖ అధికారులు
- తాను పెట్టిన పెట్టుబడైనా ఇవ్వాలని వేడుకోలు



నేలకొండపల్లి, (జర్నలిస్ట్ ఫైల్) : విధుల లో ఉండగా ఓ వాహనం చెకోపోస్టు వద్ద వాహనం ఆగకుండా వెళ్తుండటంతో బైక్ పై వెంబడించారు. గేదెలు డీకొని వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డు మారగాని వీరబాబు కు తీవ్ర గాయాలైయ్యాయి. సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని కనీసం తాను పెట్టిన పెట్టుబడైనా అందించాలని వేడుకుంటున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం పరిధిలోని పైనంపల్లి వద్ద చెకోపోస్టు లో సెక్యూరిటీ గార్డు గా విధులు నిర్వహిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం చెకోపోస్టు వద్ద విధులు నిర్వహిస్తుండుగా రాత్రి సమయంలో ఓ వాహనం పై అనుమానం రావటంతో బైక్ పై వెంబడిస్తుండుగా గేదెలు తగిలి రోడ్డు పై పడ్డారు. దీంతో తీవ్ర గాయాలైయ్యాయి. ప్రస్తుతం ఖమ్మం లోని ఓ ప్రవేట్ హస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. కాగా నేటి వరకు సంబంధిత శాఖ అధికారులు కనీసం పరామర్శించలేదని ఏం జరిగిందని కూడ అడగలేదని బాధితుడు వాపోయాడు. చెకోపోస్టు నిర్మాణం కొరకు రూ.1.50 లక్షలను అందినకాడికల్లా అప్పులు చేసి. టోల్ గేట్ వద్ద నిర్మించారు. కనీసం ఆ బిల్లులు కూడ ఇవ్వలేదని వాపోయారు. తెచ్చిన అప్పులకు ప్రతీ నెలా వడ్డీ ని తాను సొంతంగా కడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే చెకోపోస్టు నుంచి టార్గెట్ కు మించి దాదాపులక్షల ఆదాయం ను సమకూర్చారు. కాగా ప్రమాద సమయంలో కూడ సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు రావాల్సిన బకాయిలు వెంటనే ఇవ్వాలని అదే విధంగా వేతనాలు అందించాలని కోరారు. ఈ విషయం పై మార్కెట్ కమిటి అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

# ఖమ్మం సాగునీటి ప్రాజెక్టులపై తుమ్మల ప్రత్యేక దృష్టి

- మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన అధికారులతో సమీక్ష
- ప్రాజెక్టు పనుల వేగవంతానికి ఆదేశాలు- రెండు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలన్స్పష్టీకరణ- 74 ఎకరాల భూమి సేకరిస్తే లక్ష ఎకరాలకు సాగునీరు



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగునీటి అవసరాలను తీర్చి, వ్యవసాయ అభివృద్ధికి బాటలు వేసే కీలక ప్రాజెక్టుల పూర్తికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల సమస్యలను ఇప్పటికే లేఖ ద్వారా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తాజాగా గురువారం హైదరాబాద్ జలసౌధలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నీటి పారుదల అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం ఇంచార్జ్ మంత్రి వాకటి శ్రీహరి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.సమావేశంలో జిల్లాలో సాగునీటి విస్తరణ, వ్యవసాయాభివృద్ధి, నీటి భద్రతకు కీలకమైన సీతమ్మసాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు, సీతారామ ఎత్తిపోతల పథకంలోని జూలూరుపాడు టన్నెల్, వెంకమ్మ చెరువు వరద ప్రవాహ కాలువ, పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణ, ఎస్ఆర్ఎల్‌పీ ప్యాకేజీ--10 భూసేకరణ అంశాలపై విస్తృతంగా చర్చించారు.



## - సీతమ్మసాగర్‌కు అనుమతుకు అడ్డంకులు

36.57 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మితమవుతున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులు సుమారు 60 శాతం పూర్తయ్యాయని, అయితే ఎన్‌జీటీ వ్యవహారం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో పనులు నిలిచి పోయాయని మంత్రి ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7.85 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు 282 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎన్‌జీటీ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## జూలూరుపాడు టన్నెల్‌కు ప్రాధాన్యం

సీతారామ ఎత్తిపోతల పథకంలో కీలక భాగమైన జూలూరుపాడు టన్నెల్ పనులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, ఈ పనులు పూర్తయితే ఇల్లందు, ఖమ్మం, పాలేరు ప్రాంతాలకు సాగునీటి ప్రయోజనం కలుగుతుందని మంత్రి వివరించారు. భూసేకరణ, అటవీ శాఖ అనుమతుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## వెంకమ్మ చెరువు కాలువకు రూ.8 కోట్లు

2008లో ప్రారంభమైన వెంకమ్మ చెరువు వరద ప్రవాహ కాలువ ఇంకా పూర్తికాకపోవడంతో గిరిజన రైతులు, ఆయకట్టు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 72 ఎకరాల భూమిని రైతులు ఇచ్చేందుకు అంగీకరించిన నేపథ్యంలో భూసేకరణ కోసం రూ.8 కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాలువ పూర్తయితే ఐదు మైనర్ ఇరిగేషన్ చెరువులు నిండి పరిసర గ్రామాలకు ప్రయోజనం చేకూరనుంది.

## పెద్దవాగు పునరుద్ధరణకు నిధులు

గత ఏడాది జూలైలో దెబ్బతిన్న పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు ఇంకా పూర్తి కాలేదని, ఇందుకు అవసరమైన రూ.3.20 కోట్ల ఆర్థిక అనుమతి ఫైనాన్స్ శాఖ వద్ద పెండింగ్‌లో ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేయాల్సిన రూ.16 కోట్ల వాటాను త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమీక్షలోనూ ఈ అంశంపై అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు.

## సత్తుపల్లి ట్రంక్ కాలువకు 74 ఎకరాలే అడ్డంకి

యాటలకుంట టన్నెల్--సత్తుపల్లి ట్రంక్ కాలువ పనుల్లో భాగంగా నాగుపల్లి గ్రామ పరిధిలో 74 ఎకరాల భూసేకరణ కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల, న్యాయపరమైన సమస్యలను త్వరగా పరిష్కరించి భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. కేవలం ఈ 74 ఎకరాల భూమి సేకరణ పూర్తయితే ఈ సాగు సీజన్‌లోనే లక్ష ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

## - రెండు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలి

జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను రెండు నెలల్లో పూర్తి చేసి సంబంధిత శాఖలకు భూములను అప్పగించాలని మంత్రి తుమ్మల స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణ పనుల్లో జాప్యానికి తావులేకుండా అధికారులు, కాంట్రాక్టు సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఖమ్మం జిల్లాలో సాగునీటి రంగానికి వ్యూహాత్మక ప్రాధాన్యం ఉన్న ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు నీరందడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకత పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు.

# యుద్ధప్రాతిపదికన తాగునీటి సరఫరా పునరుద్ధరణ

మున్సిపల్ పరిధిలోని ప్రజలకు తప్పిన తాగునీటి ఇబ్బందులు

- మరమ్మతులకు గురైన పాత ట్రాన్స్‌ఫార్మర్‌కు త్వరలోనే శాశ్వత సర్దుబాటు



కొత్తగూడెం, (జర్నలిస్ట్ ఫైల్) : కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా యుద్ధప్రాతిపదికన నీటి సరఫరాను పునరుద్ధరించినట్లు మేయర్ మూడ్ గణేష్ తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29 డివిజన్లకు త్రాగునీరు సరఫరా చేసే ఇల్లందు క్రాస్ రోడ్డులోని ఫిల్టర్ బెడ్ లోని విద్యుత్ సరఫరా ట్రాన్స్ఫార్మర్ చెడిపోవడంతో ఈ సమస్య తలెత్తింది. ఈ విషయం తెలుసుకున్న మేయర్ వెంటనే ఫిల్టర్ బెడ్ ను సందర్శించి పరిస్థితిని సమీక్షించడంతో పాటు, అక్కడ జరుగుతున్న పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మత్తుల చేసి మళ్లీ బిగించేందుకు ఆలస్యం అయ్యే పరిస్థితులు ఉండటంతో, ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఆయన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఖమ్మం నుంచి తాత్కాలికంగా మరో ట్రాన్స్ఫార్మర్ తెప్పించి, ఇక్కడ బిగించి నీటి సరఫార్మాను పునరుద్ధరించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మరమ్మతులకు గురైన పాత ట్రాన్స్ఫార్మర్ను కూడా త్వరలోనే పూర్తిగా బాగు చేయించి తిరిగి బిగిస్తామని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో నీటి సమస్యలు రాకుండా ఎమ్మెల్యే కూనంనేని కృషితో కొత్తగూడెం కార్పొరేషన్ కు అమృత్ పథకంలో నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో నీటి పథకాలు, ఇతర నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని, త్వరలోనే ఈ పథకం పూర్తిగా అందుబాటులోకి వస్తుందని ఆయన వివరించారు. మేయర్ వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది వున్నారు.




# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



(జర్నలిస్ట్ ఫైల్) తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెల్జాల్ గ్రామనికి చెందిన కుమ్మరి బాలమని,గుమ్మడయ్య,వద్దె జంగమ్మ, జంగయ్య,యాస్మిన్ హబీబ్,సూరెడ్డి జ్యోతి,రాజేందర్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్ తలకొండపల్లి తహసీల్దార్ రమేష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్,బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు వానరాశి వెంకటేష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.....

# ఖమ్మం మైనర్ బాలిక ఘటనపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

-ఖమ్మం జిల్లాలో 12 సంవత్సరాల మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన!




(జర్నలిస్ట్ ఫైల్) : తలకొండపల్లి:ఖమ్మం మైనర్ బాలిక ఘటనపై రాజకీయ నాయకుల మౌనం ఎందుకు?హ్యూమన్ రైట్స్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...మొన్న ఒక పోక్సో కేసు విషయంలో కొందరు రాజకీయ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు పెద్ద ఎత్తున స్పందించారు. అయితే ఇప్పుడు ఖమ్మం జిల్లాలో 12 సంవత్సరాల మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన విషయంలో అదే స్థాయిలో స్పందన కనిపించకపోవడం ప్రశ్నలు లేవనెత్తుతోంది.ఒక చిన్నారి జీవితాన్ని నాశనం చేసే స్థాయిలో జరిగిన ఈ ఘటనపై రాజకీయ పార్టీలు, మహిళా నాయకులు,సామాజిక సంస్థలు మరియు ప్రజాప్రతినిధులు తమ వైఖరిని స్పష్టంగా చెప్పాలి. బాధితురాలు ఏ కులానికి చెందినదైనా, ఏ వర్గానికి చెందినదైనా, ఆమె ముందుగా మన సమాజంలోని ఒక ఆడబిడ్డ.తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మ వంటి మహనీయురాలి పోరాటాలను గౌరవంగా స్మరించుకునే వారు, నేడు ఒక చిన్నారి న్యాయం కోసం కూడా అదే స్థాయిలో గళం విప్పాలి.మహిళల హక్కులు, బాలికల భద్రత గురించి మాట్లాడే నాయకులు ఈ ఘటనపై ఎందుకు మౌనంగా ఉన్నారనే ప్రశ్నకు సమాధానం చెప్పాలి.నేరస్థుడు ఎవరు అయినా, అతనికి రాజకీయ పార్టీ, హోదా లేదా ప్రభావం అడ్డుగా రాకూడదు. పోలీసులు వేగంగా చర్యలు తీసుకుని నిందితుడిని చట్టం ముందు నిలబెట్టాలి.అలాగే బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.బాలికలపై జరిగే నేరాల విషయంలో ఎంపిక చేసిన స్పందనలు కాకుండా,ప్రతి ఘటనపై ఒకే విధమైన న్యాయం మరియు ఒకే విధమైన ఖండన ఉండాలి.అప్పుడే సమాజం నిజమైన సమానత్వాన్ని విశ్వసిస్తుంది."బాధితురాలు ఎవరి కూతురైనా సరే, న్యాయం ఒకటే కావాలి. రాజకీయాలు కాదు,బాధితురాలికి న్యాయం ముఖ్యం.మని " హ్యూమన్ రైట్స్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# పురుషోత్తపట్నం భూములన్ని రామాలయానికి చెందుతాయి : ఐటీడీఏ పీవో



చింతూరు, (జర్నలిస్ట్ ఫైల్) : ఎటపాక మండలంలోని పురుషోత్తపట్నం గ్రామంలోని భూములన్ని భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయానికి చెందుతాయని చింతూరు ఐటీడీఏ పీవో శుభమ్ నొక్వాల్ పేర్కొన్నారు. గురువారం చింతూరు పిఓ కార్యాలయం లో పి ఓ,శుభం నోక్వాల్,,ఓ ఎస్ డి శ్రీ పంకజ్ కుమార్ మీనా, దేవస్థాన ఈవో శ్రీ కె దామోదర్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామస్వామి దేవస్థాన భద్రాచలం భూములు సంబంధించి పురుషోత్తపట్నం గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు . ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో మాట్లాడుతూ 1968 సంవత్సరం లో రాజమండ్రి డిస్టిక్ కోర్ట్ లో ఈ భూములు అన్నియు సీతారామ దేవస్థానం చెందినవని కోర్టు తీర్పు ఇచ్చినదని, కావున ఈ భూములన్నీ రామాలయానికి చెందుతాయని పేర్కొన్నారు.. గ్రామస్తులతో పురుషోత్తం పట్టణంలో ఎటువంటి కొత్త బిల్డింగ్ నిర్మాణాలు చేయకూడదని, అలాగే పాత బిల్డింగులు రిపేర్ చేయించుకోవచ్చునని తెలిపారు . ఆ భూములపై యజమాన్య హక్కులు ఎవరికి ఉండవని అన్నారు. ఆ భూమిపై శిస్తు వెంటనే నివసించే వారందరూ చెల్లించాలని.ఐ టిడిపి ఓ సమావేశమైన రైతులకు తెలియజేశారు. ఈ భూములపై ఒక కమిటీ ను ఏర్పాటు చేయడం జరిగినదని,ఆ కమిటీలో ఎమ్మార్వో, ఎంపీడీవో, సబ్ ఇన్స్పెక్టర్,పంచాయతీ సెక్రెటరీ,విఆర్వో లతో కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కమిటీ ప్రతి నెల రెండుసార్లు గ్రామాన్ని సందర్శిస్తారని పేర్కొన్నారు. కమిటీ నిర్ణయాలకు లోబడి గ్రామస్తులు ఉండాలని, ఎవరైనా ఉల్లంఘించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పిఓ , ఓఎస్డీ గ్రామస్తులను హెచ్చరించారు..

# ఏన్కూర్ ఎంఈఓగా వాసవి దేవి నియామకం



ఏన్కూర్, (జర్నలిస్ట్ ఫైల్) : ఏన్కూర్ మండల ఇన్‌చార్జ్ ఎంఈఓగా వాసవి దేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎంఈఓ నాగిరెడ్డి పదవీ విరమణ చేయడంతో, ఆ బాధ్యతలను వాసవి దేవికి అప్పగిస్తూ ఆర్జేడీ మదన్ మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం వాసవి దేవి మాట్లాడుతూ.... మండలంలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు, విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. అలాగే, విద్యాశాఖ పరంగా అమలవుతున్న పథకాలు క్షేత్రస్థాయిలో అందరికీ అందేలా చూడటంతో పాటు, ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ మండలంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొని ఆమెకు అభినందనలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఈనెల 21న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరిగే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం కరపత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర కార్యదర్శి,చిన్నారి హాస్పిటల్ అధినేత కే వి కృష్ణారావు తో కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు ,25 వేల పెన్షన్, గౌరవం కోసం జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నక్క మహేష్, చందర్ నాయక్, మీసాల మహేష్ పాల్గొన్నారు.

# సైనిక కార్యాలయాన్ని పరిశీలించిన బ్రిగేడియర్ ఎన్ ఆర్ బాబు



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం జిల్లా రీజినల్ సైనిక్ వెల్ఫేర్ ఆఫీసుకు రాజ సైనిక్ నుండి బ్రిగేడియర్ ఎన్నార్ బాబు గురువారం సందర్శించారు. ఆయన ఖమ్మం జిల్లా సైనికుల ఆఫీస్ ను చెక్ చేసి మాజీ సైనికులతో కలిసి మాట్లాడి వారి అవసరాలను , అభివృద్ధిని తెలుసుకొని వాటికి కావాల్సిన గైడెన్స్ ను తెలియ జేశారు .కొత్తగా నిర్మించిన భవనాన్ని చూసి కూడా ఆయన సంతోషించారు. వారి సమస్యలను త్వరలోనే పరిష్కరించి రాష్ట్రంలో ఉన్న సైనికులు అందరికీ ఎటువంటి ప్రయోజనాలు కావాలో వాటి గురించి అభివృద్ధి చేపిస్తామని ఆయన మాటిచ్చారు.గ్యాలంట్రీ అవార్డు గ్రహీతలను సన్మానించి వారికి రావలసిన బెనిఫిట్స్ గురించి మాట్లాడారు. ఎవరికైతే ఐడెంటి కార్డ్స్ లేకుండా ఉన్నటువంటి మహిళలకు ఐడెంటి కార్డు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ అభ్యర్థులు సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రశేఖర్ , సుభాని , కృష్ణమూర్తి , ఎస్ ఎమ్ అరుణ్ , హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కుటుంబానికి చేయూతనందించిన వైరా పట్టణ పోలీసులు



వైరా, జూన్ 12 (జర్నలిస్ట్ ఫైల్) : వైరా మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన మోదుగు జయలక్ష్మి(47) పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధపడుతుండగా ఆమె చెల్లెలు మోదుగు కృపావతి (40) మోదుగు యేసుమణి (36) కూడా మానసిక దివ్యాంగులు. వీరిద్దరి మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో వీరి పోషణ భారం కూడా పోలియోతో బాధపడుతున్న దివ్యాంగురాలు అయిన జయలక్ష్మి పై పడింది. తల్లిదండ్రులు చనిపోవడంతో తన ఇద్దరు మానసిక దివ్యాంగులైన చెల్లెలు ఆలనా పాలన జయలక్ష్మి చూసుకుంటుంది వీరికి దివ్యాంగుల పెన్షన్ వస్తున్నప్పటికీ వైద్యము ఇతరత్రా అవసరాలకు ఇబ్బందులు పడటంతో కొంతవరకు కుటుంబానికి దిక్కైన జయలక్ష్మి టైలరింగ్ తో తన ఇద్దరు సోదరీమలతో కలిసి కుటుంబ భారాన్ని నెట్టుకుంటూ వస్తుండగా ఇటీవల కాలంలో టైలరింగ్ చేయడం కూడా ఇబ్బందికరంగా మారింది. తమ కుటుంబం యొక్క దయనీయమైన పరిస్థితిని చూసి దాతలు ఎవరైనా ఆదుకోవాలని ఉపాధి కల్పించాలని ఇటీవల పత్రికా ముఖంగా తెలియజేయడంతో ఇట్టి విషయం వైరా పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావు దృష్టికి రావడంతో దివ్యాంగులైనటువంటి ఈ కుటుంబానికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో తన మిత్రుడు ప్రవాస భారతీయుడు కెనడా వాసి అయిన ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన నెమలి పూరి సీతారామారావు ఆర్థిక సహకారంతో వీరికి ఫ్లోర్ మిల్లు( పిండి మిల్లు )కొనుగోలు చేసి వారికి తాత్కాలిక జీవనోపాధి కోసం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైరా పట్టణ ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ పాలడుగు గ్రామంలో ఎటువంటి పిండి మిల్లు లేకపోవడంతో తన ఇంటి వద్దనే ఉండి జీవనోపాధి పొందెందుకు వీలుగా ఆమె అభీష్టం మేరకు పిండి మిల్లును అందించామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మోదుగు జయలక్ష్మి సోదరీమణులు ఎన్ఆర్ఐ సీతారామారావు కు, వైరా పట్టణ ఎస్సై పుష్పాల రామారావు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఉప్పానమోని తిరుపతయ్య ముదిరాజ్



(జర్నలిస్ట్ ఫైల్) : తలకొండపల్లి కల్వకుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే నారాయణ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన ఉప్పానమోని తిరుపతయ్య ముదిరాజ్ సర్పంచి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నయని తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో ఆకర్షితునై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తిరుపతయ్య ముదిరాజ్ తెలిపారు,

## నేడు మంగళగిరిలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం వద్ద యోగా కార్యక్రమం



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా నేడు శనివారం ఉదయం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం వద్ద యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు.

ఉదయం ఆరు గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు. యోగ గురించి పదే పదే చెప్పడం, ఆచరించడం ద్వారా మరింత మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. యోగను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. కావున ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ సిబ్బంది గ్రీవెన్స్ డేలో వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ



○ **సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని వెల్లడి**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ సిబ్బంది గ్రీవెన్స్ డే కార్యక్రమం శుక్రవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత, సర్వీస్ సంబంధిత సమస్యలు, బదిలీలు, పదోన్నతులు, సెలవులు, ఇతర పరిపాలనా అంశాలకు సంబంధించిన వినతులను ఎస్పీకి అందజేశారు. సిబ్బంది నుంచి వచ్చిన ప్రతి వినతిని ఎస్పీ పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. ఖాళీలు, అవసరాలు, పారదర్శక విధానాలను పరిగణనలోకి తీసుకుని బదిలీలు చేపడతామని తెలిపారు.

పోలీస్ సిబ్బంది ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సిబ్బంది సమస్యలు పరిష్కారమైతేనే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమన్నారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం, భద్రతాభావం పెంపొందించేలా ప్రతి స్థాయి సిబ్బంది పనిచేయాలని ఎస్పీ సూచించారు. పోలీస్ శాఖ ఒక కుటుంబం లాంటిదని, పరస్పర గౌరవం, సహకారం, సమన్వయంతో పనిచేస్తే వ్యవస్థ మరింత బలపడుతుందని తెలిపారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.

## చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో మత్స్యకారుడు మృతి



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్):** మండల కేంద్ర పరిధి లో వున్న బ్రహ్మంసాగర్(తెలుగు గంగ రిజర్వాయర్) కు బతుకు దెరువు కోసం చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో మత్స్యకారుడు మృతివాత పడ్డాడు, వివరాల్లోకెళితే బ్రహ్మం గారి మఠం మండల కేంద్రంలోని పాతూరు వీధికి చెందిన కందుకూరి పెద్ద చెన్నకేశవ(50) శుక్రవారం బ్రహ్మం సాగర్ లోకి చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వారి బంధువులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, వైద్యాధికారి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు ఆయన తెలియజేశారు. మృతుడికి భార్య ముగ్గురు కుమార్తెలు వున్నారు. భార్య కూడా దీర్ఘ కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుంబానికి దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎఫ్ డీ ఓ లు బాలరాజు కిరణ్ కుమార్ అధికారులు ఆసుపత్రి కు వచ్చి పెద్ద కేశవులు మృతదేహాన్ని చూసి ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్ లు మృతుని కుటుంబానికి వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు

# ఘనంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవాలు

○ **ఎమ్మెల్యే గళ్ళా మాధవి నాయకత్వంలో అభివృద్ధి పథంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యాలయంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముత్తినేని శివలీల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని కొనియాడారు.




అదే సమయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేపడుతున్న ప్రజా సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు, ప్రతి డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి పనిచేస్తున్నారని, మహిళలు, యువత, వృద్ధులు, పేద కుటుంబాల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహించడం, మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేయడం, కాలనీలు మరియు డివిజన్లలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం ద్వారా ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు.

గత రెండేళ్లలో ఎన్డీయే ప్రభుత్వ పాలనతో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుండగా, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి నాయకత్వంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గుంటూరు పశ్చిమను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఆమె నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డా. కల్పన, చెంబేటి మణికుమారీ, నేపాక పద్మా, కరిమూన్ మరియు తెలుగు మహిళ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలి

○ **ఈ నెల 15 నుంచి ఇంటింటికీ బీఎల్‌వోలు**

○ **గుంటూరు తూర్పు ఈఆర్వో, నగర కమిషనర్ మయూర్ అశోక్**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – ఎస్ఐఆర్)ను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎన్నికల ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్ కోరారు.

స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శుక్రవారం గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల బీఎల్‌వోలు, బీఎల్ఏలకు ఎస్ఐఆర్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.



ఈ నెల 15వ తేదీ నుంచి బూత్ లెవెల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. బీఎల్‌వోలు అడిగే పత్రాలు, వివరాలను ప్రజలు ముందుగానే సిద్ధం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం బీఎల్‌వోలు మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నారని, ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని చెప్పారు. ఓటర్లు వాటిని పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు.

ఓటర్లు తమ ఎపిక్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. 2002 సంవత్సరంలో తమ పేరు లేదా కుటుంబ సభ్యుల పేర్లు ఉన్న ఓటరు జాబితా వివరాలు, పోలింగ్ కేంద్రం సమాచారం, తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మలు, నానమ్మల ఎపిక్ కార్డులు అందుబాటులో ఉంటే మ్యాపింగ్ ప్రక్రియ సులభతరం అవుతుందని వివరించారు.

వివాహం అనంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలు, ఇటీవల ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్న వారు తమ తల్లిదండ్రుల ఓటరు వివరాలను ముందుగానే సేకరించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ద్వారా నాణ్యమైన, పారదర్శకమైన ఓటరు జాబితా తయారవుతుందని, దీనికి బీఎల్ఏలు కూడా క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఓటరు మ్యాపింగ్‌పై ప్రతి పోలింగ్ ప్రాంతంలో శనివారం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్వో జి. సాంబశివరావు, ఏఈఆర్ఓలు డి. రాంబాబు, సిహెచ్. శ్రీనివాస్, సూరజ్ కుమార్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ బాలాజీబాషు, డిప్యూటీ తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు జంక్షన్ల అభివృద్ధి పనులకు వారంలోగా టెండర్లు

○ **తాగునీటి సరఫరాకు స్కాడా విధానం అమలు : కమిషనర్ మయూర్ అశోక్**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రధాన జంక్షన్ల అభివృద్ధి పనులకు రానున్న వారంలోగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (ఏపీయూఐఏఎంఎల్) ప్రతినిధులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో జంక్షన్ల అభివృద్ధి, తాగునీటి సరఫరా మెరుగుదలపై చర్చించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని ప్రాంతంలో భాగమైన గుంటూరు నగరాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా జంక్షన్లు, పార్కులు, సెంట్రల్ డివైడర్లు, అవెన్యూ ప్లాంటేషన్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.



నగరంలోని మార్కెట్ సెంటర్, హిందూ కాలేజీ జంక్షన్, కలెక్టరేట్ జంక్షన్, చుట్టుగుంట జంక్షన్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఏపీయూఐఏఎంఎల్ రూపొందించిన ప్రతిపాదనల ప్రకారం టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

అనంతరం నగరంలో తాగునీటి సరఫరా వ్యవస్థపై ఏపీయూఐఏఎంఎల్ ప్రతినిధులు రూపొందించిన స్కాడా ప్రతిపాదనలను పరిశీలించారు. తాగునీటి సరఫరాలో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు స్కాడా విధానం ఉపయోగపడుతుందని కమిషనర్ తెలిపారు.

స్కాడా విధానం ద్వారా నీటి పైప్‌లైన్లలో వాటర్ ప్రెజర్, లీకేజీలను గుర్తించడం, నీటిలో క్లోరిన్ శాతం పర్యవేక్షించడం సులభమవుతుందని చెప్పారు. తాగునీటి పైపులైన్లను జోనల్ నెట్‌వర్క్ విధానంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని, తద్వారా సరఫరాలో తలెత్తే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించవచ్చన్నారు.

సమావేశంలో ఏపీయూఐఏఎంఎల్ ప్రతినిధి రాజేష్, ఇతర ప్రతినిధులు, నగర పాలక సంస్థ ఎస్ఈ జి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరును పోస్టర్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలి

○ **అనధికార ఫ్లెక్సీలు, బ్యానర్లపై చర్యలు**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగరాన్ని సుందర నగరంగా, పోస్టర్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో నగర పాలక సంస్థ చర్యలు చేపట్టింది. ఈ మేరకు నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ ఆదేశాల మేరకు శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సిటీ ప్లానర్ రాంబాబు సమావేశం నిర్వహించారు.

నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిటీ ప్లానర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు, సెంట్రల్ మీడియన్లు, విద్యుత్ స్తంభాలు, ప్రధాన కూడళ్లలో అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. మున్సిపల్ నిబంధనలపై రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పించారు.



నగర సుందరీకరణలో భాగంగా ఎవరూ అనధికారికంగా బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయవద్దని కోరారు. నగరాన్ని పోస్టర్ ఫ్రీ సిటీగా మార్చేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లను పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది తొలగిస్తారని, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమావేశంలో డీసీపీ సూరజ్ కుమార్, ఏసీపీలు, పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతిచెందిన హోం గార్డు కుటుంబానికి రూ.2.18 లక్షల ఆర్థిక సాయం



○ **చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** విధి నిర్వహణలో అనారోగ్యానికి గురై మృతిచెందిన హోం గార్డు కుటుంబానికి గుంటూరు జిల్లా పోలీసు శాఖ అండగా నిలిచింది. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మృత హోం గార్డు ఎస్. శ్రీనివాస వర ప్రసాద్ కుటుంబానికి రూ. 2,18,680 విలువైన చెక్కును జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది, హోం గార్డులు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తారని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న సమయంలో హోం గార్డు శ్రీనివాస వర ప్రసాద్ మృతిచెందడం బాధాకరమన్నారు. మృతుని కుటుంబానికి పోలీసు శాఖ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోం గార్డులు తమ ఒక రోజు వేతనాన్ని విరాళంగా అందించగా, సమకూరిన మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో హోం గార్డ్స్ ఆర్ఐ సురేష్, పోలీసు అధికారులు, హోం గార్డ్స్ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా డిస్టిబూటర్లకు అవగాహన సదస్సు



**తెనాలి,( జర్నలిస్ట్ ఫైల్ ):** తెనాలి అరుణ జ్యోతి డిస్ట్రిబ్యూటర్ కొత్త శేషు కుమార్ పైపుల నాణ్యతపై ప్రజలలో మంచి ఆదరణ ఉందని తెలియజేశారు . ఈ సందర్భంగా విజయవాడలోని హోటల్ సెంటర్ సైడ్ ఎక్స్పీరియన్స్ కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన ఫినోలెక్స్ పైపుల కంపెనీ ఆల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్స్ మీటింగ్ లో ఆ కంపెనీ ప్రెసిడెంట్ అరుణ్ ఓజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్లకు అవగాహన కల్పించాడు. కంపెనీ సీనియర్ సేల్స్ మేనేజర్ శ్రీహరి రావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో పలు కంపెనీకి చెందిన డిస్ట్రిబ్యూటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వెలగా వెంకటప్పయ్య జయంతి



**తెనాలి,( జర్నలిస్ట్ ఫైల్ ):** డాక్టర్ వెలగా వెంకటప్పయ్య సమాజానికి అందించ సేవలు ఎనలేనవని పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆలపాటి కళావతి రవీంద్రా పీఠం ఆధ్వర్యంలో డాక్టర్ వెలగా వెంకటప్పయ్య 95 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన జయంతి సభలో పలువురు ప్రముఖులు డాక్టర్ వెలగా వెంకటప్పయ్య అనేక మందికి ఒక దిక్సూచిగా ఉన్నారని తెలియజేశారు. అదేవిధంగా డాక్టర్ వెలగా వెంకటప్పయ్య ఆసియా సాధన కోసం కృషి అయినట్లు వారు తెలిపారు. ముందుగా ట్యాంక్ బండ వద్ద ఏర్పాటుచేసిన డాక్టర్ విలువ వెంకటప్పయ్య విగ్రహానికి ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రముఖులు అయినాల మల్లేశ్వరరావు, పావులూరి శ్రీనివాసరావు, భీమేశ్వర ప్రసాద్, వెలగ వీరయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చౌర్యంపై విజిలెన్స్ విభాగం విస్తృత తనిఖీలు

○ **రూ.10.59 లక్షల అపరాధ రుసుం విధింపు**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు విద్యుత్ శాఖ విజిలెన్స్, ఆపరేషన్ విభాగాలు సంయుక్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించాయి. సీఆర్‌డీఏ సర్కిల్ పరిధిలోని మండడం సెక్షన్ పరిధిలో లింగాయపాలెం, ఎం.వి.పాలెం, మల్కాపురం, నేలపాడు, రాయపూడి, సకమూరు, వెలగపూడి, వెంకటపాలెం గ్రామాల్లో తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

సీఆర్‌డీఏ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ ఎం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో 35 మంది అధికారులు, 105 మంది సిబ్బంది 35 బృందాలుగా ఏర్పడి 2501 విద్యుత్ సర్వీసులను పరిశీలించారు. ఇందులో మీటర్లు లేకుండా నేరుగా విద్యుత్ వినియోగిస్తున్న ఇద్దరికి, మీటర్లు ఉన్నప్పటికీ అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న ముగ్గురికి, అనుమతించిన కేటగిరీ కాకుండా వేరే కేటగిరీలో విద్యుత్ వాడుతున్న 12 మందికి, అనుమతించిన లోడ్ కంటే అధికంగా వినియోగిస్తున్న 94 మందికి కలిపి మొత్తం రూ. 5.89 లక్షల అపరాధ రుసుం విధించారు.



అలాగే పల్నాడు జిల్లా పరిధిలో దుర్గి సెక్షన్‌లోని ముటుకూరు, ధర్మవరం, కంచరగుంట, కోలగొట్ల గ్రామాల్లో కూడా విజిలెన్స్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 42 మంది అధికారులు, 135 మంది సిబ్బంది 42 బృందాలుగా పాల్గొని 2600 విద్యుత్ సర్వీసులను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకుని రూ. 4.70 లక్షల అపరాధ రుసుం విధించారు.

విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టానికి అనుగుణంగా జరుగుతాయని అధికారులు తెలిపారు. వినియోగదారులు తమ విద్యుత్ మీటర్లకు సీలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. సీలు లేకపోయినా, తుప్పు పట్టి ఊడిపోయినా వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరారు.

విద్యుత్ మీటర్ సీలు తొలగించడం, గాట్లు పెట్టడం వంటి చర్యలు విద్యుత్ చౌర్యంగా పరిగణించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. భారత విద్యుత్ చట్టం సెక్షన్ 135 ప్రకారం విద్యుత్ చౌర్యానికి కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. మొదటిసారి తప్పిదానికి కాంపౌండింగ్ విధానంలో అపరాధ రుసుం చెల్లిస్తే కేసు నుంచి మినహాయింపు ఉంటుందని, పునరావృతమైతే అరెస్ట్, రిమాండ్ వంటి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, దీనిపై సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు. గుంటూరు ప్రాంతంలో విద్యుత్ చౌర్యంపై 9440812263, 9440812360 నంబర్లకు, పల్నాడు జిల్లాలో 9440812262, 8639741050 నంబర్లకు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని కోరారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## సనాతన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలి



○ బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):**
భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, సనాతన విలువలను పరిరక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా అన్నారు.
బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ఆధ్యాత్మిక గురువు, సామాజిక సేవకుడు అల్తాఫాబాబా సందర్శించి పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సూఫీ కాన్ఫరెన్స్ ఏర్పాటు అంశంపై బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్‌తో చర్చించారు. అనంతరం అల్తాఫాబాబాను సంప్రదాయ కళాఖండం కొండపల్లి బొమ్మను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా సయ్యద్ బాషా మాట్లాడుతూ భారతదేశం వైవిధ్యంలో ఏకత్వానికి ప్రతీక అని, అన్ని మతాలు, వర్గాలు పరస్పర గౌరవం, సోదరభావంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. సామాజిక సామరస్యం, సర్వమత సమభావం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆధ్యాత్మిక నాయకులు సమాజంలో శాంతి, సామరస్యం, నైతిక విలువల పెంపునకు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. యువత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, రాష్ట్రనాయకులు, మైనారిటీ మోర్చా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరి టెట్ నుంచి ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

○ రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి ఫోర్టో పిలుపు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు తప్పనిసరి టెట్ నిబంధన నుంచి మినహాయింపు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఫోర్టో (ఫోరం ఆఫ్ రిజిస్టర్ టీచర్ ఆర్గనైజేషన్స్) రాష్ట్రవ్యాప్త ఉద్యమ కార్యాచరణ ప్రకటించింది.
2001కు ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులను ఎన్‌సీటీఈ నిబంధనల ప్రకారం టెట్ నుంచి మినహాయించాలని ఫోర్టో ప్రభుత్వాన్ని కోరింది. విద్యాహక్కు చట్టం అమలుకు ముందు నియమితులైన ఉపాధ్యాయులపై టెట్‌ను బలవంతంగా అమలు చేయరాదని పేర్కొంది.
డిమాండ్ల సాధనలో భాగంగా జూన్ 13, 14 తేదీల్లో జిల్లాల్లో అవగాహన సదస్సులు, 15, 16 తేదీల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. జూన్ 20 నుంచి ఎంపీలకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు ఫోర్టో ప్రకటించింది. ఫోర్టో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో డాక్టర్ డి. శ్రీనును వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, మాగంటి శ్రీనివాసరావును వర్కింగ్ జనరల్ సెక్రటరీగా నియమించినట్లు వెల్లడించింది.

## కొడాలి నాని వ్యాఖ్యలు అర్థరహితం.. ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలి

○ బీజేపీ రాష్ట్ర ముఖ్య వల్లూరు జయప్రకాష్ నారాయణ



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** వైసీపీ నేత కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ తెలిపారు. జగన్ చేతిలో పరశురాముడి గొడ్డలి ఉందని, 2029లో అది అవినీతిని నరికేస్తుందని కొడాలి నాని చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.
గొడ్డలి గొప్పదనం కాదని, దానిని పట్టుకున్న వ్యక్తి ఎలా ఉపయోగించాడన్నదే ముఖ్యమని అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేతిలో ఉన్న అధికారంతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుందని ఆరోపించారు. అమరావతి అభివృద్ధి, పెట్టుబడులు, యువత భవిష్యత్తును నాశనం చేశారని విమర్శించారు. ఆయుధాలు, బెదిరింపుల భాషతో రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తగదని జయప్రకాష్ నారాయణ అన్నారు. ప్రజల తీర్పే రాజకీయాల్లో అంతిమమని, గొడ్డళ్లు, బెదిరింపులు కాదని స్పష్టం చేశారు. పదేపదే గొడ్డళ్లు, ఆయుధాల ప్రస్తావన చేయడం ద్వారా ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం, అమరావతి అభివృద్ధి, పోలవరం పూర్తి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి సారించిందన్నారు. వైసీపీ పాలనలో జరిగిన అప్పులు, అవినీతి, విధ్వంసంపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు. 2029లో ప్రజల తీర్పు గొడ్డలితో కాకుండా ఓటు అనే ప్రజాస్వామ్య ఆయుధంతో వెలువడుతుందని తెలిపారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలి

○ ప్రమాదంపై న్యాయ విచారణ జరపాలి : సీఐటీయూ డిమాండ్

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం చెల్లించాలని, ప్రమాదంపై పూర్తిస్థాయి న్యాయ విచారణ జరపాలని సీఐటీయూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. స్టీల్ ప్లాంట్ ఎస్ఎంఎస్-1 విభాగంలో హాట్ మెటల్ తరలిస్తుండగా జరిగిన పేలుడులో 9 మంది కార్మికులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారని సీఐటీయూ పేర్కొంది.
ఈ ప్రమాదాలకు ప్రైవేటీకరణ విధానాలు, నాసిరకం ముడి సరుకులు, యంత్రాల నిర్వహణ లోపాలు, కార్మికులపై పెరిగిన పని భారం కారణమని ఆరోపించింది. మృతుల కుటుంబాలకు నష్టపరిహారంతో పాటు శాశ్వత ఉపాధి కల్పించాలని, గాయపడిన కార్మికులకు రూ. 50 లక్షల పరిహారం చెల్లించాలని, వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరింది.
స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలను నిలిపివేయాలని, ప్లాంటుకు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేసింది. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సి. హెచ్. నరసింగరావు, ప్రధాన కార్యదర్శి ఏ.వి. నాగేశ్వరరావు ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.

# కార్మిక సంక్షేమానికి పెద్దపీట : మంత్రి వాసంశెట్టి సుభాష్

○ రెండేళ్లలో సంక్షేమ పథకాల పునరుద్ధరణ, సమగ్ర సంస్కరణలు
○ డిజిటల్ సేవలు, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం
○ కార్మిక భద్రత, ఆరోగ్య రక్షణపై ప్రభుత్వం దృష్టి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర అభివృద్ధికి కార్మికుల శ్రమే పునాది అని, అందుకే కార్మిక సంక్షేమం, సామాజిక భద్రత, ఆరోగ్య రక్షణ, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు మరియు ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.
గత రెండేళ్లలో కార్మిక శాఖలో చేపట్టిన సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలు, డిజిటల్ సేవల విస్తరణ, నిర్మాణ కార్మికుల సంక్షేమ చర్యలు, ఈఎస్ఐ వైద్య సేవల అభివృద్ధి, పారిశ్రామిక భద్రతా కార్యక్రమాలపై మంత్రి వివరించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం సామాజిక బాధ్యతగా భావించి ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.
**కార్మిక సంక్షేమ వ్యవస్థకు పునరుజ్జీవం :** గత ప్రభుత్వ కాలంలో కార్మిక సంక్షేమ వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని మంత్రి ఆరోపించారు. నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించలేదని, అనేక పథకాలు నిలిచిపోయాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మిక సంక్షేమ వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టిందన్నారు.
భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించి మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. వివాహ బహుమతి, ప్రసూతి ప్రయోజనం, సహజ మరణ సహాయం, అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. అన్ని ప్రయోజనాలను డీబీటీ విధానం ద్వారా నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వివరించారు.
**25 ఇంటిగ్రేటెడ్ లేబర్ అమినిటీస్ కాంప్లెక్సులు:** అసంఘటిత రంగ కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 25 ఇంటిగ్రేటెడ్ లేబర్ అమినిటీస్ కాంప్లెక్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.
ఈ కేంద్రాల ద్వారా ఉపాధి సమాచారం, తాగునీరు, వై-ఫై, పారిశుధ్య సదుపాయాలు, కార్మికుల నమోదు, సంక్షేమ పథకాలపై అవగాహన, నైపుణ్యాభివృద్ధి సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో అన్ని నియోజకవర్గాలకు ఈ విధానాన్ని విస్తరించే ఆలోచన ఉందన్నారు.
**డిజిటల్ సేవలతో పారదర్శక పాలన :** కార్మిక శాఖ సేవలను పూర్తిగా డిజిటలైజ్ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ట్రేడ్ యూనియన్ నమోదు, కార్మికుల నమోదు, ఫిర్యాదుల పరిష్కారం, సంక్షేమ క్లెయిమ్స్, బాల కార్మికుల పర్యవేక్షణ వంటి సేవలకు ఆన్‌లైన్ విధానాలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.
'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కార్మికులు ఇంటి నుంచే సేవలు పొందే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. డిజిటల్ విధానంతో సేవల వేగం, పారదర్శకత మరింత పెరిగిందన్నారు.
**88.67 లక్షల మంది కార్మికుల నమోదు :** అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు ఇ-శ్రమ్ పోర్టల్‌లో 88.67 లక్షల మంది నమోదు అయ్యారని మంత్రి వెల్లడించారు. ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో 18.26 లక్షల మంది కార్మికులు నమోదు అయ్యారని తెలిపారు.
కార్మికుల సమగ్ర డేటాబేస్ రూపొందించి భవిష్యత్ సంక్షేమ పథకాల అమలుకు పునాది వేస్తున్నామని చెప్పారు.
**నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత :** నిలిచిపోయిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను తిరిగి ప్రారంభించి 85 వేల మంది లబ్ధిదారులకు శిక్షణ అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు.
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ, సర్టిఫికేషన్, మెరుగైన ఉపాధి అవకాశాల కల్పన ప్రధాన ఉద్దేశమని చెప్పారు.
**ఈఎస్ఐ సేవల విస్తరణ :** కార్మికుల ఆరోగ్య భద్రత కోసం ఈఎస్ఐ వైద్య సేవలను విస్తరిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం లక్షలాది మంది కార్మికులు, వారి కుటుంబాలకు వైద్య సేవలు అందుతున్నాయని చెప్పారు.
గత రెండేళ్లలో వేల సంఖ్యలో శస్త్రచికిత్సలు, వైద్య సేవలు అందించామని, ఆసుపత్రుల అభివృద్ధి, సిబ్బంది నియామకాలు, కొత్త వైద్య సదుపాయాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు.
తిరుపతి ఈఎస్ఐ ఆసుపత్రిని విస్తరించడం, కొత్త డిస్పెన్సరీల ఏర్పాటు, వైద్య మౌలిక వసతుల బలోపేతానికి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.
**పారిశ్రామిక భద్రతకు ప్రత్యేక చర్యలు :** పరిశ్రమల్లో ప్రమాదాలను నివారించేందుకు జీరో యాక్సిడెంట్స్ లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. సేఫ్టీ ఆడిట్లు, మాక్ డ్రిల్స్, భద్రతా శిక్షణలు, డిజిటల్ పర్యవేక్షణ ద్వారా కార్మికుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని, అనేక మంది బాల కార్మికులను రక్షించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.
కార్మికుల సంక్షేమం, పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.
ఈ సమావేశంలో కార్మిక శాఖ కార్యదర్శి శేషగిరి బాబు, కమిషనర్ గంధం చంద్రుడు, ఫ్యాక్టరీల డైరెక్టర్ మోహనరావు, ఐఎంఎస్ డైరెక్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వంలో నూతన భారత నిర్మాణం

○ సేవ, సుపరిపాలన, సంస్కరణలతో దేశం అభివృద్ధి పథంలో
○ భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ తాడువాయి రామకృష్ణ



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశం అభూతపూర్వమైన అభివృద్ధిని సాధించిందని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ తాడువాయి రామకృష్ణ తెలిపారు. సేవ, సుపరిపాలన, సంస్కరణల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి వర్గం అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు.
'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' నినాదంతో కేంద్ర ప్రభుత్వం చివరి పౌరుడి సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తోందని తాడువాయి రామకృష్ణ అన్నారు.
ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలనలో పేదల సంక్షేమం, మౌలిక వసతులు, ఆర్థికాభివృద్ధి, జాతీయ భద్రత వంటి రంగాల్లో దేశం ముందడుగు వేసిందన్నారు.
ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా కోట్లాది పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు, ఉజ్వల యోజన ద్వారా మహిళలకు గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్లాది మందికి ఆరోగ్య రక్షణ లభించిందని తెలిపారు. జన్ ధన్ యోజన ద్వారా బ్యాంకింగ్ సేవలు సామాన్య ప్రజలకు చేరువ కావడంతో పాటు ప్రత్యక్ష నగదు బదిలీ విధానం ద్వారా పారదర్శకత పెరిగిందన్నారు.
దేశంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ జాతీయ రహదారుల నిర్మాణం, రైల్వే ఆధునీకరణ, విమానాశ్రయాల అభివృద్ధి వేగంగా సాగుతోందని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా, యూపీఐ వంటి కార్యక్రమాలతో భారత్ ప్రపంచంలో డిజిటల్ లావాదేవీల్లో ముందంజలో ఉందన్నారు. జీఎస్టీ అమలుతో ఒక దేశం - ఒక పన్ను విధానం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.
జాతీయ భద్రత విషయంలోనూ భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటిందని, ఉగ్రవాదానికి గట్టి సమాధానం ఇచ్చిందని తాడువాయి రామకృష్ణ పేర్కొన్నారు. జీ-20 అధ్యక్షత ద్వారా అంతర్జాతీయ వేదికపై భారతదేశ ప్రాధాన్యం మరింత పెరిగిందన్నారు.
సాంస్కృతిక రంగంలోనూ దేశం పునరుజ్జీవన దిశగా సాగుతోందని, అయోధ్యలో రామ మందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్, కేదార్‌నాథ్ అభివృద్ధి వంటి కార్యక్రమాలు భారతీయ వారసత్వానికి ప్రతీకలుగా నిలిచాయని చెప్పారు. స్వచ్ఛ భారత్ నుంచి అంతరిక్ష రంగంలోని చంద్రయాన్ వరకు ప్రతి రంగంలోనూ భారత్ అమృత కాలం వైపు పయనిస్తోందని తెలిపారు.

# పిల్లి మాణిక్యరావుపై వ్యాఖ్యలను ఖండించిన టీడీపీ ఎస్సీ సెల్




**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావుపై వైసీపీ వర్గాలు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు తెలిపారు. శుక్రవారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు.
టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేమూరి మైనర్ బాబు మాట్లాడుతూ పిల్లి మాణిక్యరావుపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే టీడీపీలోని దళితులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మాణిక్యరావు 25 ఏళ్లుగా దళిత హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని, దళిత సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు.
టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొల్లెద్దుల సుశీలరావు మాట్లాడుతూ మాణిక్యరావుపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో దళితులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి పిల్లి మాణిక్యరావు అని పేర్కొన్నారు.
టీడీపీ ఎస్సీ నాయకుడు యరమాల విజయ్ కిరణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. దళితుల పేరుతో బెదిరింపు వ్యాఖ్యలు చేయడం తగదని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.
ఈ సమావేశంలో యనమల ప్రకాష్, గుడిమెట్ల దయారత్నం, పప్పుల దేవదాస్, పిడతల బాబురావు, సాలిమిట్టి మార్క్, రాచపూడి మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## క్షిపణి దాడిలో విశాఖ వాసి మృతిపై సీఎం చంద్రబాబు విచారం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అమెరికా క్షిపణి దాడిలో విశాఖపట్నానికి చెందిన చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేష్ మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సురేష్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. సురేష్ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి భారత రాయబార కార్యాలయం, ఒమన్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సీఎం సూచించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఏపీ భవన్ ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టిందని అధికారులు తెలిపారు. ఒమన్ తీరంలో ఓ ఆయిల్ ట్యాంకర్‌పై క్షిపణి దాడి జరగగా, ఆ ఘటనలో సురేష్ మృతి చెందినట్లు గుర్తించారు. ఆయన ప్రయాణిస్తున్న నౌక ప్రస్తుతం ఒమన్ తీరానికి 30 నాటికల్ మైళ్ల దూరంలో నిలిచిపోయినట్లు సమాచారం. నౌకను సురక్షితంగా ఒడ్డుకు తీసుకువచ్చేందుకు ఒమన్ అధికారులు చర్యలు చేపట్టారు. నౌక అర్ధరాత్రికి పోర్టుకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అనంతరం అధికారిక గుర్తింపు ప్రక్రియ పూర్తిచేసి మృతదేహాన్ని భారత్‌కు తరలించేందుకు చర్యలు తీసుకోనున్నారు. భారత ప్రభుత్వం, ఒమన్ ప్రభుత్వం, భారత రాయబార కార్యాలయంతో ఏపీ భవన్ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటున్నారని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## విశాఖకు చెందిన మెరైన్ చీఫ్ ఇంజినీర్ సురేష్ మృతి అత్యంత విషాదకరం : పి.వి.ఎన్. మాధవ్



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఒమన్ తీర ప్రాంతంలో జరిగిన క్షిపణి దాడిలో విశాఖపట్నానికి చెందిన మెరైన్ చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేష్ మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విదేశీ సముద్ర జలాల్లో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన సురేష్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన వారి బాధను మాటల్లో వర్ణించలేమని పేర్కొన్నారు. సురేష్ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం, భారత విదేశాంగ శాఖ, ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం సమన్వయంతో అన్ని ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయాన్ని రైతుకు లాభసాటిగా చేయడమే శాస్త్రవేత్తల లక్ష్యం కావాలి

○ ఆహారపరంగా దేశానికే ధైర్యాన్నిచ్చిన ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
○ రైతుల ఉత్పత్తులకు వాల్యూ ఎడిషన్ జోడించేందుకు కృషి చేయాలి
○ జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** ఆధునిక సాంకేతికత ఆలంబనగా రైతుకు వ్యవసాయాన్ని లాభసాటిగా చేకూర్చే విషయమై శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు సాగించాలని జిల్లా కలెక్టర్ సి. యం. సాయికాంత్ వర్మ కోరారు.
ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం 63 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం లాం లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. తొలుత వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను నాబార్డు మాజీ చైర్మన్ గోవిందరాజులు, ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉప కులపతి డాక్టర్ పి వి సత్యనారాయణ, రిజిస్ట్రార్ ఏ. మణి తోడుగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ 63 ఏళ్ల లెగసీ కలిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయ వేడుకల్లో పాల్గొనడం సంతోషదాయకమని, అదేవిధంగా జాతీయ ప్రాముఖ్యత గల వ్యవసాయ విశ్వవిద్యాలయం జిల్లాలో ఉండడం గుంటూరు జిల్లాకే గర్వకారణమన్నారు. సాధారణ విద్యార్థికి అర్థం కాని ఎన్నో వినూత్న మైన కోర్సులు వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఉన్నాయని తెలిసిందన్నారు. విభిన్న రకాల వరి వంగడాలను అభివృద్ధి చేయడం ద్వారా దేశానికే ధైర్యాన్నిచ్చిన విశ్వవిద్యాలయమని కొనియాడారు. అదేవిధంగా ప్రస్తుతమున్న వ్యవసాయ పద్ధతులలో చిన్న చిన్న మార్పులతో రైతుల ఆదాయాన్ని ఏ విధంగా పెంచాలనే కోణంలో శాస్త్రవేత్తలు ఆలోచించాలన్నారు. రైతు తయారు చేసే ఉత్పత్తులకు వ్యాల్యూ ఎడిషన్ జోడించడం ద్వారా ఆదాయ వనరులు పెరిగే విధంగా ఆలోచన సాగాలన్నారు. అలాగే మన పూర్వీకుల్లో లక్షల మందిలో ఒకరికి సోకే క్యాన్సర్ వ్యాధి ప్రస్తుతం ఏ స్థాయిలో ప్రబలిందో అందరికీ తెలిసిందేనన్నారు. ఇందుకు ప్రధాన కారణం మనం తీసుకునే ఆహారమేనన్నారు. భోజనం మంచి ఔషధంగా ఏ విధంగా ఉపయోగపడుతుందనే కోణంలో ఆలోచించాలన్నారు.
ప్రకృతిని కాపాడుతూ, హానికరమైన ఎరువులను ఉపయోగించకుండా రైతుకు సరైన తోడ్పాటు అందించాలన్నారు. ఈ సంవత్సరం ఎల్ నినో సంవత్సరంగా ప్రకటించినందున విపరీత ఉష్ణోగ్రతల కారణంగా రైతులు ఇబ్బంది పడకుండా శాస్త్రవేత్తలు చొరవ చూపాలన్నారు. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుండి అందిస్తామన్నారు.
ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉప కులపతి డాక్టర్ పి వి సత్యనారాయణలి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఘన కీర్తిని కొనసాగించేందుకు, అలాగే రైతులకు ఉపయోగపడే విధంగా భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించారు. పంటల వైవిధ్యీకరణ, పంటల సాంద్రతను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధిక సూక్ష్మ పోషకాలు ఉండే నూతన వంగడాల సృష్టికి కృషి చేస్తున్నామన్నారు. అలాగే రోజురోజుకీ తీవ్రమవుతున్న వ్యవసాయ కూలీల కొరతను తీర్చేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆలోచన చేస్తున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా అగ్రి టెక్ స్కిల్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఘన జీవామృతాల వృద్ధికి సైతం కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.
ఈ సందర్భంగా నూతన వంగడాలను సృష్టించిన శాస్త్రవేత్త రాణి చోప్రా ను బంగారు పతకం మెమెంటో తో, ఎంవి రెడ్డి గారి పేరుతో ఏర్పాటుచేసిన పురస్కారాన్ని చిలకలూరిపేటకు చెందిన రైతు నాగభైరవ శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, విద్యార్థిని విద్యార్థులు, రైతు సోదరులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467